بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

Weekly BADAR Qadian Telugu

సంపుటి 4

సంచిక 21

వార్షిక చందా 500/-రూ॥

www.akhbarbadrqadian.in

**23 మే 2019, 17 రమజాన్ 1440, హి.ఖ, 23 హిజ్రత్ 1398, హి.శ.**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ

وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اَفَغَیۡرَ دِیۡنِ اللّٰہِ یَبۡغُوۡنَ

وَلَہٗۤ اَسۡلَمَ مَنۡ

فِی السَّمٰوٰتِ وَالۡاَرۡضِ

طَوۡعًا وَّکَرۡھًا وَّاِلَیۡہِ یُرۡجَعُوۡنَ○

భూమ్యాకాశములందున్న దంతయు ఇచ్ఛా పూర్వకముగానో, అనిచ్ఛా పూర్వకముగానో అతనికి విధేయత తెలిపినది. అయినను వారు అల్లాహ్ మతమును కాక వేరొక మతమును ఇష్టపడుదురా?. వారు అతని సన్నిధి లోనికే తిరిగి పంపబడుదురు.

**(ఆలే ఇమ్రాన్: 84)**

మన పరిపూర్ణ మార్గదర్శకుల అనుచరులు తమ దైవం కోసం, తమ ప్రవక్త కోసం ఎన్నో ఎన్నో త్యాగాలను చేయడం జరిగింది. బహిష్కరించబడ్డారు, దౌర్జన్యంను ఎదుర్కొన్నారు, రకరకాల ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ప్రాణాలను అర్పించారు, సత్యముతో, న్యాయముతో ముందడుగు వేశారు. కేవలం స్వచ్ఛమైన దైవప్రేమ ఉద్వేగం. దాని కిరణాలు వారి హృదయంపై ప్రభావితం చూపాయి.

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

**ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు అనుచరుల స్థాయి:-**

ఏ సత్యమును, పవిత్రతను ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులకు నేర్పించినారో అందుకు ప్రతీకా మరెక్కడ కూడ లభించదు. ప్రాణాలు అర్పించుటకు కూడ వెనుకాడలేదు. హజ్రత్ ఈసా (అ)కు ఎలాంటి కఠినమైన బాధ్యత లేకుండెను. అందుకు ప్రయోజనంగా ఎలాంటి దైవవాణి అవతరించలేదు. కొందరు మిత్రులకు నచ్చజెప్పడం పెద్ద పని అనబడుతుందా?. యూదులు ముందునుండే తౌరాత్‌ను పఠిస్తున్నారు. విశ్వాసంను కల్గియున్నారు. దేవుడు ఒక్కడేనిని, అతనికి సాటి మరెవ్వరు లేరని విశ్వాసంను కల్గియున్నారు. కావున మసీహ్ ఏమి చేయడానికి వచ్చాడని కొన్ని సందర్భాలలో ఆలోచన కూడ కలుగుతుంది. ఏకేశ్వరత్వం కొరకు యూదులలో నేడు కూడ పౌరుషం గలదు. ఒకవేళ పెద్దగా చెప్పదలచినచో కొన్ని అవలక్షణాలు ఉండవచ్చును. అయినా కూడ తౌరాత్‌లో బోధనలు గలవు. ఆ జాతి ఆ గ్రంథమును విశ్వసిస్తుంది. ఇన్ని సౌకర్యాలు కల్గి ఉన్నప్పటికి మసీహ్ ఆ గ్రంథమును ఒక ఉపాధ్యాయుని వద్ద పాఠముగా అభ్యసించెను. అందుకు భిన్నముగా చూసినచో మన ప్రియతమ నాయకుడు, సంపూర్ణ మార్గదర్శకుడు నిరక్ష్యరాసుడు. వారికి ఏ గురువు లేకుండెను. ఈ విషయమును వ్యతిరేకులు కూడ వ్యతిరేకించలేరు. ఈ విధముగా చూసినచో హజ్రత్ ఈసా (అ)కు రెండు రకాల సౌకర్యములు ఉండెను. ఒకటి వారందరు ఒకే వంశంనకు చెందినవారు. వారితో విషయమును ఆమోదింపజేయుటకు వారు (అ) అవతరించిరో ఆ విషయమును ముందుగానే వారి వంశీయులు ఆమోదించిరి. కేవలం కొన్ని అవలక్షణాలు గలవు. అయినా కూడ వారు తమ శిష్యులను కూడ చక్కదిద్దుకోలేక పోయారు. శిష్యులు అత్యాశ పరులుగానే మిగిలిపోయారు. హజ్రత్ ఈసా తమ వద్ద ధనమును దాచుకునేవారు. కొందరు ఆ ధనమును దొంగిలించేవారు. నేను తల వాల్చుకొనుటకు కూడ స్థలం లేదని వారు (అ) వాపోయేవారు. ఉండడానికి ఇల్లు, అందుకు తగిన నివాస స్థలం, దొంగిలించినను తెలియనంతగా ధనము ఉన్నప్పటికి దీని అర్థమేమిటి? అని మేము ఆశ్చర్యపోయేవారము. ఇదొక అభ్యంతరకరమైన అంశం, దీనిని విడిచిపెట్టుము. ఇక్కడ ప్రస్తావించడంలో గల ఉద్దేశం అన్ని రకాల సౌకర్యాలు ఉన్నప్పటికి ఏ విధముగా కూడ సంస్కరించలేక పోయారు. పిత్రస్‌కు స్వర్గపు తాళపు చెవిలు లభించినవి, అయినా కూడ తమ గురువును శపించుటలో వెనుకాడలేదు.

ఇందుకు భిన్నముగా మనం న్యాయబద్ధతతో చూసినచో మన పరిపూర్ణ మార్గదర్శకుల అనుచరులు తమ దైవం కోసం, తమ ప్రవక్త కోసం ఎన్నో ఎన్నో త్యాగాలను చేయడం జరిగింది. బహిష్కరించబడ్డారు, దౌర్జన్యంను ఎదుర్కొన్నారు, రకరకాల ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ప్రాణాలను అర్పించారు, సత్యముతో, న్యాయముతో ముందడుగు వేశారు. వారిని అలా మార్చినటువంటి విషయం ఏమిటి?. అది కేవలం స్వచ్ఛమైన దైవప్రేమ ఉద్వేగం. దాని కిరణాలు వారి హృదయంపై ప్రభావితం చూపాయి. కావున ఒకవేళ ఏ అవతార పురుషునితో పోల్చిచూసినను హుజూర్ (స) బోధనలు, ఆత్మశుద్ధి, అనుచరులకు ప్రపంచం పట్ల అనాసక్తి కల్పించడం, ధీరత్వంతో సత్యంకోసం ప్రాణాలు అర్పించడం వంటి వాటికి ఉదాహరణలు ఎక్కడ లభించవు. ఈ స్థాయి కేవలం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులకు మాత్రమే లభించినది. వారిలో ఒకరిపట్ల మరొకరికి ఉన్నటువంటి అభిమానం, ఆప్యాయతలను కేవలం రెండు పదాలలోనే చిత్రీకరించ వచ్చును. وَاَلَّفَ بَیۡنَ قُلُوۡبِہِمۡ ؕ لَوۡ اَنۡفَقۡتَ مَا فِی الۡاَرۡضِ جَمِیۡعًا مَّاۤ اَلَّفۡتَ بَیۡنَ قُلُوۡبِہِمۡ وَلٰکِنَّ اللّٰہَ اَلَّفَ بَیۡنَہُمۡ ؕ (అన్ఫాల్:64) అనగా వారిలో ఉన్నటు వంటి అప్యాయత అనురాగాలు ఒకవేళ వారికి బంగారపు పర్వాతాలను ఇచ్చినను వారిలో కలిగేవి కావు. నేడు మసీహ్ మౌవూద్ యొక్క సమాజం కూడ గలదు. వారు కూడ తమ సమాజీకులలో అనుచర వర్గీయుల వలే మార్పు కల్గించవలసి యున్నది. అనుచర వర్గీయుల సమాజపు పవిత్రతను గురించి పవిత్ర ఖుర్ఆన్ అంతయు నిండియున్నది. మీరు కూడ ఇలానే ఉన్నారా?. అనుచరుల పూర్తి గుణగణాలు మసీహ్ సమాజీకులలో ఉండునని అల్లాహ్ తాలా తెల్పియున్నాడు. అనుచరులు తమ సంపదను, తమ ప్రాంతాలను దైవమార్గంలో అర్పించినారు.

**125వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 125వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 27, 28, 29, డిసెంబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**అపార దయామయుడు అడుగనదే ఇచ్చువాడు, పరమకారుణ్య మూర్తి అల్లాహ్ పేర.**

సయ్యద్‌నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తఆలా బినస్రిహిల్ అజీజ్ దివిః 12-2-2016 నాటి జుమా ప్రసంగంలో జమాఅత్ అభివృద్ధి కొరకు, మరియు వ్యతిరేకుల దుష్టత్వము, దౌర్జన్యముల నుండి జమాఅత్ సభ్యులందరు రక్షించబడుటకు మరల జమాఅత్ సభ్యులకు దుఃఆల వైపు, ఆధ్యాత్మిక కార్యక్రమాల వైపు శ్రద్ధ చూపించుచు ఈ విధముగా పేర్కొనిరిః " కొన్ని సం॥ల క్రితం జమాఅత్ సభ్యులకు ఉపవాసములు ఉండవలెనని నేను కూడ చెప్పితిని.... దీనిని ఆచరించువారు జమాఅత్‌లో ఇప్పటికి కొందరున్నారు. కనీసం మనమిప్పుడు 40 ఉపవాసములు-వారానికొకటి చొప్పున అనగా ప్రత్యేకముగా 40 వారాల వరకు ఉపవాసము లుండవలెను. దుఆలు చేయుము, నఫిల్ నమాజులు చదువుము, దానములు చేయుము, ఎందుకనగా జమాఅత్‌లలో కొనసాగుచున్న స్థితులను బట్టి కొన్ని చోట్ల చాలా కఠినత్వము వచ్చుచున్నది. ఏవిధముగా పిల్లవాడు రోధించినప్పుడు తల్లి ఛాతిలో పాలు వచ్చినట్లే మనము అల్లాహ్ తఆలా ఆస్థానములో రోధించినప్పుడు ఆకాశము నుండి మన పోషకుని సహాయము అవతరించును. ఇన్షాఅల్లాహ్. మన మార్గములో గల అవరోధములు, కష్టములు దూరమగును. గతములో కూడ దూరమైనవి,

**1, ప్రతి వారం ఒక నఫిలి ఉపవాస వ్రతాన్ని పాటించిలి. దీని కొరకు స్థానికముగా వారములో ఏదైన ఒక రోజును గ్రామస్థులు లేదా పట్టణస్థులు నిర్ణయించుకోవాలి.**

**2, ప్రతి రోజు రెండు రకాతుల నఫిలి నమాజ్‌ను సలుపవలెయును. ఈ నఫిలి నమాజ్‌ను నమాజే జొహర్ తరువాత, లేదా నమాజే ఇషా తరువాత నుండి నమాజ్ ఫజర్ వరకు ఈ నమాజ్‌ను సలుపవచ్చును.**

3, **బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం. అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. అర్రహ్మానిర్రహీం. మాలికి యౌమిద్దీన్. ఇయ్యాక నాబుదు, వ ఇయ్యాక నస్తయీన్. ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ, సిరాతల్లజీన అన్‌అమ్‌త అలైహిం, ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాలీన్. (ఆమీన్ )**

**అనువాదము:** అపార దయామయుడు అడుగనిదే ఇచ్చువాడు పరమ కారుణ్యమూర్తి అల్లాహ్ పేర, ఆ సకల లోకాల సంరక్షకునికే సకల సంకీర్తనలు. అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తి. అంతిమ దినమున జరుగు ధర్మ నిర్ణయమునకు అధినేత. మేము నిన్నే ఆరాధింతుము. మేము నీ సహాయమునే అర్ధింతుము. మమ్ము సత్పధమున నడిపించుము. నీ అనుగ్రహమునకు పాత్రులైన వారు ప్రవర్తించు మార్గమునందును, నీనిరాకరణమునకు గురి కాని వారి మార్గమునందును, సత్పధమును వదలనివారి మార్గము నందును మమ్ము నడిపింపుము.

**(ప్రతి రోజు సమారు 7 పర్యాయములు చదువలయును)**

4, **రబ్బనా అఫ్‌రిఘ్ అలైనా సబ్‌రన్ వ సబ్బిత్ అక్‌దామనా వన్‌సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్. (అల్ బఖరహ్ 251)**

అనువాదము: ఓ మా ప్రభువా! మాపై సర్వక్షమాశక్తిని వర్షింపుము. (యుద్ధ రంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము. అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము.

**(ప్రతి రోజు సమారు 11 పర్యాయములు చదువలయును)**

**5, రబ్బనా లాతుజిఘ్ ఖులూబనా బాద ఇజ్‌హదైతనా వ హబ్‌లనా మిల్లదున్‌కా రహ్మతన్ ఇన్నక అంతల్ వహ్హాబ్ ( ఆలే ఇమ్రాన్: 9)**

అనువాదము: ఓ మా ప్రభువా! నీ ఉపదేశమును మేము పొందిన తరువాత మా హృదయములు చంచలములు కాకుండు గాక! మాకు నీ అనుగ్రహమును ప్రసాదింపుము. నిశ్చయముగా నీవు ఒక్కడివే వర ప్రదాతవు.

**(ప్రతి రోజు సమారు 33 పర్యాయములు చదువలయును)**

**6, అల్లాహుమ్మ ఇన్నా నజ్‌అలుకా ఫి నుహూరిహిం వ నవూజు బిక మిన్ షురూరిహం.**

అనువాదము: ఓ మా ప్రభువా! మేము నిన్ను శతుబువుల ఎదుట డాలుగా చేసెదము, మరియు వారి దౌష్ట్య, హానికర ప్రభావాల నుండి నీ శరణమును కోరెదము

**(ప్రతి రోజు సమారు 11 పర్యాయములు చదువలయును)**

**7, అస్తఘ్ ఫిరుల్లాహ రబ్బీ మిన్‌కుల్లి జన్‌బిన్ వ అతూబు ఇలైహి.**

అనువాదము: నా పాపముల క్షమాపణ కొరకు అల్లాహ్‌ను యాచింతును. అతడు నా ప్రభువు! అతని వైపే నేను మోకరిల్లుతును.

**(ప్రతి రోజు సమారు 33 పర్యాయములు చదువలయును)**

**8, సుబ్‌హానల్లాహి వబిహందిహీ, సుబహానల్లాహిల్ అజీమ్. అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వ ఆలె ముహమ్మద్.**

అనువాదము: అల్లాహ్ తాలా తన ప్రశంసలతో పవిత్రుడు. పవిత్రుడు మరియు చాలా గొప్పవాడు. ఓ అల్లాహ్! నీవు ముహమ్మద్ మరియు అతని సంతానముపై తమ అనుగ్రహమును అవతరింప జేయుము.

**(ప్రతి రోజు సమారు 33 పర్యాయములు చదువలయును)**

**9, అల్లాహుమ్మ సల్లెఅలా ముహమ్మదిన్ వఅలా ఆలె ముహమ్మదిన్, కమా సల్లైత అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్. అల్లాహుమ్మ బారిక్ అలా ముహమ్మదిన్ వ అలా ఆలె ముహమ్మదిన్ కమా బారక్‌తా అలా ఇబ్రాహీమ వ అలా ఆలె ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్.**

అనువాదము: ఓ అల్లాహ్! నీవు ఇబ్రామీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై ప్రత్యేక అనుగ్రహము అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ ప్రత్యేక అనుగ్రహమును అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు. ఓ అల్లాహ్! నీవు ఇబ్రామీమ్ మరియు ఇబ్రాహీమ్ సంతానంపై శుభములు అవతరింపజేసిన విధముగా ముహమ్మద్ మరిము ముహమ్మద్ సంతానంపై కూడ తమ శుభములను అవతరింపజేయుము. నిశ్చయముగా నీవు సర్వగుణ సంపన్నుడవు, వైభవోపేతుడవు.

**(ప్రతి రోజు సమారు 7 పర్యాయములు చదువలయును)**

**10, రబ్బి కుల్లి షైయిన్ ఖాదిముక,రబ్బి ఫ ఆఫిజ్‌ని,వన్‌సుర్‌ని, వర్ హమ్‌ని.**

అనువాదము: ఓ నా ప్రభువా! సమస్తం నీ సేవ కొరకై ఉన్నది. ఓ నా ప్రభువా! నన్ను రక్షించుము, నాకు సహాయం అందించుము, నన్ను అనుగ్రహింపుము.

**11, రబ్బనా అఘ్‌ఫిర్‌లనా జునూబనా వ ఇస్రాఫనా ఫీ అమ్రినా వ సబ్బిత్ అఖ్‌దామనా వన్‌సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్.**

అనువాదము: ఓ మా ప్రభువు మా పాపములను మరియు మా విధి నిర్వాహన అవకతవకలను క్షమించుము. ( యుద్ధరంగమున) మడమ తిరుగని అడుగులను ప్రసాదించుము.అవిశ్వాసులతో మేము సల్పుచున్న పోరాటమునందు మాకు సహాయమును అందించుము.

**12, యా రబ్బి ఫస్‌మఅ దుఅయీ వ మజ్జిక్ ఆదాఅక వ ఆదాయీ, వఅన్‌జుజ్ వాదక, వ అన్‌సుర్ అబ్దక, వ అరినా అయ్యామకా, వ షహ్హిర్‌లనా హుసామక, వలా తజర్ మినల్ కాఫిరీన షరీరా.**

అనువాదము: ఓ నా ప్రభువా! నీవు నా ప్రార్ధనలను ఆలకించుము.మరియు నీ శత్రువులను, నా శత్రువులను తూనతుకలు చేయుము.మరియు నీ వాగ్దానమును పూర్తిచేయుము. నీ భక్తులకు సహాయమును నొసంగుము. మాకు మా (శుభప్రదమైన) దినములను తిలకింపజేయుము, మా కొరకు నీవు ఖడ్గము చేత భూనుము. ధిక్కరించు వారిలో ఏ ఒక్క దుష్ఠిడిని వదలకుము.

హుజూరు గారి ఆదేశము మెరకు తెలుగు బదర్ అరబ్బి ఉచ్చరణ తెలియని వారి కొరకు తెలుగు ఉచ్చరణలో అరబ్బిపదములను, వాటి అనువాదమును ప్రచురించుచున్నది. కావున అహ్మదీయులందరు ఈ సదావకాశమును వినియోగించుకొనుచు, హుజూరు గారి ఆదేశము ప్రకారము ప్రతేక శ్రద్ధతో అసంఖ్యాకముగా ఈ దు:ఆలను పఠించుచు అహ్మదియ్యత్ అభివృద్ధిలో భాగస్వాములు కాగలరని కోరుకొనుచున్నాము...............

# జుమా ప్రసంగము

నేడు నేను ప్రస్తావించనున్న బద్రి అనుచరుని పేరు హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి). వీరి ఉర్ఫ్ అబూ సాయిబ్. హజ్రత్ ఉస్మాన్ (రజి) తల్లిగారి పేరు సుఖైల బిన్త్ అన్‌బస్. హజ్రత్ ఉస్మాన్ (రజి) మరియు వీరి సోదరుడు హజ్రత్ ఖుదామా (రజి) పోలికలు సుమారుగా ఒకే విధముగా ఉండేవి. వీరు మక్కా ఖురైషీల వంశము బనూ జమహ్‌కు చెందినవారు.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఇలా తెల్పిరి. ఇప్పుడే నా వద్దకు అల్లాహ్ తాలా రాయబారి వచ్చెను. నీవు నా వద్ద కూర్చొని ఉండగానే ఒక సందేశాన్ని తీసుకొని వచ్చెను. ఉస్మాన్ బిన్ మజ్‌వూన్(రజి) దేవుని రాయబారి? అని ఆశ్చర్యముతో ప్రశ్నించెను. అందుకు హుజూర్ (స) అవునని సమాధానమిచ్చిరి. అతడు ఏ సందేశమును  తీసుకవచ్చాడు అని మరల ప్రశ్నించెను. అందుకు హుజూర్ (స) ఇలా తెల్పిరి. " ఇన్నల్లాహ్ యఅమురు  బిల్ అద్‌లి  వల్ ఇహ్‌సాని వ ఇతాఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫాషాహి వల్ మున్‌కరి వల్ బఘీఇ యఇజ్జుకుం లా అల్లకుం తజ్జక్కరూన్" అనగా నిశ్చయముగా అల్లాహ్ తాలా న్యాయబద్దను, ఉపకారమును, బందువులను చక్కగా చూసుకొనుమని ఆదేశించెను. అశ్లీలతను, అ ఇష్టమైన సంభాషణలను, ద్రోహంను   చేయకూడదని అడ్డుకొనెను.

ఒక రోజు అరబ్ సుప్రసిద్ధ కవి లబీద్ మక్కా నాయకుల ఎదుట కూర్చొని తన పద్యములను వినిపించు చుండెను. అతడొక పద్యపంక్తిని ఇట్లు చదివెను. وكل نعيم لا محالة زائل అనగా ప్రతి వరము తుదకు అంతమగును. ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ ఇట్లు స్పందించెను. ఇది సరి కాదు. ఎందుకనగా స్వర్గపు వరములు ఎన్నటికి అంతము కావు అని తెలిపెను.

మదీనాలో మృతి చెందిన వలసదారులలో మొదటి వారు హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్. వీరు హిజ్రి రెండవ సం॥లో మృతి చెందిరి. కొందరి దృష్టిలో వీరు బదర్ యుద్ధమునకు 22 మాసముల తర్వాత మృతి చెందిరి. జన్నతుల్ బఖీలో సమాధి అయిన మొదటి వ్యక్తి వీరే.

సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 19 ఏప్రిల్ 2019 ( 19 షహాదత్ 1398 హి.ష) తేదీన బైతుల్ ఫుతుహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ - اَلرَّحْمٰنِ الرَّحِيْمِ - مٰلِكِ يَوْمِ الدِّيْنِ -
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ - اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ -
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ -

నేడు నేను ప్రస్తావించనున్న బద్రి అనుచరుని పేరు హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి). వీరి ఉర్ఫ్ అబూ సాయిబ్. హజ్రత్ ఉస్మాన్ (రజి) తల్లిగారి పేరు సుఖైల బిన్త్ అన్‌బస్. హజ్రత్ ఉస్మాన్ (రజి) మరియు వీరి సోదరుడు హజ్రత్ ఖుదామా (రజి) పోలికలు సుమారుగా ఒకే విధముగా ఉండేవి. వీరు మక్కా ఖురైషీల వంశము బనూ జమహ్‌కు చెందినవారు. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 305-306, ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి) ఇస్లాంను స్వీకరించు ఘటనను గూర్చి ఈ విధముగా మనకు ఆధారములు లభించును. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలో తమ గృహపు ప్రాంగణములో కూర్చొని యుండిరి. అక్కడి నుండి హజ్రత్ ఉస్మాన్ బిన్  మజ్‌వూన్ వెళ్ళుచుండెను. అలా వెళ్ళుచూ వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను  చూసి చిరునవ్వుచిందించిరి. వారిని చూసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు ఇక్కడ కూర్చోలేవా? అని ప్రశ్నించిరి. అందుకు వారు ఎందుకు కూర్చోలేను అని సమాధానమిచ్చి, హుజూర్ (స)కు ఎదురుగా  కూర్చొనిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో సంభాషిస్తూ ఒక్కసారి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ దృష్టిని ఆకాశంవైపు మళ్ళించి, అలా ఒక్క క్షణం పాటు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆకాశంనే చూసిరి. ఆ తరువాత నెమ్మది నెమ్మదిగా తమ చూపును క్రిందికి మరల్చిరి. అలా చివరికి నేలపై తమకు కుడివైపు చూడసాగిరి. తమ వద్ద కూర్చొని ఉన్నటు వంటి ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ నుండి ముఖము త్రిపుకొని తమ చూపును  నేలకు వాల్చిరి. ఆ సమయంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఏదో విషయంను అర్థం చేసుకున్నట్లుగానే తమ తలను ఊపుచుండిరి. ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి) తమ వద్దనే కూర్చొని ఉండిరి. ఈ దృశ్యమునంతయు చూచుచుండిరి. కొంత సమయం తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ కార్యము నుండి బయటికి వచ్చిరి. లేదా వారు (స) ఆ స్థితి నుండి బయటికి వచ్చిరి. హుజూర్ (స)కు ఏ విషయమును నచ్చజెప్పడం జరిగిందో ఆ విషయం బాహ్యముగా ఉస్మాన్ బిన్ మజ్‌వూన్(రజి)కు తెలియదు.  మొత్తానికి ఏదో విషయం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు నచ్చజెప్పడం జరిగింది. ఈ విషయంను హుజూర్ (స) అర్థం చేసుకోవడం జరిగింది. ఆ తరువాత మరల హుజూర్ (స) దృష్టి ఆకాశం వైపు మరలింది. వారు ఏదో ఒక వస్తువును  చూచుచుండిరి. అలా చివరికి ఆ వస్తువు ఆకాశం నుండి మాయమైనది. ఆ తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందువలే హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి) వైపు చూడసాగిరి. అప్పుడు ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి) నేను ఏ ఉద్దేశంతో మీ వద్దకు రావలెను? అని ప్రశ్నించిరి. హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి) మరల ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఇలా అనిరి. ఈ రోజు మీరు ప్రవర్తించినట్లుగా గతంలో ప్రవర్తించినట్లు నేను ఎన్నడు చూడలేదు అని కూడ సమాధానమిచ్చిరి. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నేను ఏమి చేయుచుండగా నీవు చూసినావని ప్రశ్నించిరి. అందుకు ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి) ఇలా సమాధానమిచ్చిరి. మీ చూపు ఆకాశం వైపు వెళ్ళుటను నేను చూశాను. ఆ తరువాత మీ చూపును  మీ కుడివైపు త్రిప్పుకొనిరి. మీరు నన్ను వదిలి అటువైపే చూడసాగిరి. పైగా మీరు మీతలను  ఊపసాగిరి. అనగా మీకు తెలియజేయుచున్న విషయాన్ని మీరు అర్థం చేసుకొనసాగిరి. అప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజముగా నీవు ఈ విషయాన్ని గ్రహించినావా? అని ప్రశ్నించిరి. అందుకు ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి) అవును అని సమాధానమిచ్చిరి. అప్పుడు

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారితో ఇలా తెల్పిరి. ఇప్పుడే నా వద్దకు అల్లాహ్ తాలా రాయబారి వచ్చెను. నీవు నా వద్ద కూర్చొని ఉండగానే ఒక సందేశాన్ని తీసుకొని వచ్చెను. ఉస్మాన్ బిన్ మజ్‌వూన్(రజి) దేవుని రాయబారి? అని ఆశ్చర్యముతో ప్రశ్నించెను. అందుకు హుజూర్ (స) అవునని సమాధానమిచ్చిరి. అతడు ఏ సందేశమును తీసుకవచ్చాడు అని మరల ప్రశ్నించెను. అందుకు హుజూర్ (స) ఇలా తెల్పిరి. " ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇతాఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫాషాహి వల్ మున్‌కరి వల్ బఘీఇ య ఇజ్జుకుం లా అల్లకుం తజ్జక్కరూన్" అనగా నిశ్చయముగా అల్లాహ్ తాలా న్యాయబద్ధను, ఉపకారమును, బంధువులను చక్కగా చూసుకొనుమని ఆదేశించెను. అశ్లీలతను, అ ఇష్టమైన సంభాషణలను, ద్రోహంను చేయకూడదని అడ్డుకొనెను. మీరు గుణపాఠం నేర్చుకోవాలని అల్లాహ్ మీకు ఉపదేశించడం జరుగుతుంది. ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి) ఇలా తెల్పిరి. ఆ సమయంలోనే నా హృదయంలో విశ్వాసపు నిప్పురవ్వ వెలుగొందసాగెను. అలా నాకు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపట్ల అభిమానం ఏర్పడింది. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 1, పుంట 807)

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వ ప్రకటన చేసిన అనంతరం ఆరంభ కాలము గురించి ప్రస్తావించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లనిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తృత్వము తర్వాత కాలంలో తల్హా(రజి), జుబైర్(రజి), ఉమర్(రజి), హంజ(రజి), ఉస్మాన్ బిన్ మజ్‌వూన్(రజి) వారిని విశ్వసించిరి. వారిలోని ప్రతి ఒక్కరు వారిని అమితంగా అభిమానించేవారు. వారిలో ప్రతి ఒక్కరు హుజూర్ (స) చెమటకు బదులుగా తమ రక్తము ధార పోయుటకు సిద్ధముగా యుండిరి. 13 సంll ల వరకు ఇబ్బందులు, కష్టములు, బాధలు ఎదురైనవి, వాటిని వారు భరించినారనే విషయములో ఎలాంటి సందేహం లేదు. కాని మక్కా నివాసులలో వివేకులు, బుద్ధిమంతులు, గొప్ప స్థాయి గల వారు, నిష్కాపరులు, పవిత్రులు నన్ను విశ్వసించినారు, ఇప్పుడు ముస్లిములు ఒక శక్తిగా ఎదిగానారనే సంతృప్తి కూడ హుజూర్ (స) కలిగెను. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను నవూజుబిల్లాహ్ ఎవరైనా పిచ్చివాడని అన్నచో అతని స్నేహితుడే అతడు పిచ్చివాడైనచో ఫలానా బుద్ధిమంతుడు, వివేకుడు అతణ్ణి ఎందుకు నమ్మినాడని వెంటనే అడిగేవాడు. ఇది ఎటువంటి సమాధానమనగా ఇందుకు ఎదురు మాట్లాడే శక్తి ఎవరికి లేకుండెను.

రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంనకు వ్యతిరేకంగా పాశ్చాత్య రచయితలు చాలా మాట్లాడుతారు. చాలా వరకు అసభ్యకరముగా రచనలు చేసేవారు, కొన్ని సందర్భాలలో హుజూర్ (స)పై అభాండాలు వేయుటకు కూడ వెనుకాడేవారు కాదు. నేడు కూడ ఈ విధముగానే వ్యవహరిస్తున్నారు. కాని ఎప్పుడైతే అబూబకర్ ప్రస్తావన వచ్చునో వెంటనే వారు అబూబకర్ నిస్వార్థ మనస్కులు అని అంటారు. ఈ విషయమును గూర్చి కొందరు పాశ్చత్య రచయితలు ఈ విధముగా చర్చలు జరిపేవారు. అబూబకర్ నమ్మిన వ్యక్తి అసత్యుడెలా అగునని అందురు. ఒకవేళ మీరు అబూబకర్‌ను పొగుడుచున్నచో అబూబకర్ విశ్వసించిన వ్యక్తి నిశ్చయముగా చాలా గొప్ప వ్యక్తి అయి వుండవచ్చును. ఒకవేళ అబూబకర్ నిస్వార్థ మనస్కులైనచో మరి ఒక అత్యాశ పరున్ని వారు ఎలా విశ్వసించెదరు. ఒకవేళ అబూబకర్ నిశ్చయముగా నిస్వార్థ మనస్కులైనచో వారి నాయకుడు కూడ నిస్వార్థ మనస్కులే అని కూడ విశ్వసించవలసి యుండును. ఇది ఎంతో బలమైన అధారం దీనిని అంత సులువుగా ఎవరు రద్దు చేయలేరు.

ఈ విషయమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంకు జోడిస్తూ హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లనిరి. వారిట్లనిరి. (నవూజుబిల్లాహ్) హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను మూర్ఖుడని ప్రజలు అనడంను మనం చూస్తూనే, వింటూనే ఉంటాము. కాని అల్లాహ్ తాలా వారి ఆరోపణలను రద్దు చేయుటకు ఎలాంటి ఆధారమును చూపినాడనగా ఆరంభములోనే హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ అవ్వల్ రజియల్లాహు అన్‌హు విశ్వసించిరి. మౌల్వీ ముహమ్మద్ హుస్సేన్ బటాల్వీ కూడ హుజూర్ (అ) ప్రకటణలు చేయక ముందు ఎంతో గొప్పవాడని హుజూర్ (అ)ను పొగుడేవారు. ఆ తరువాత కాలంలో వారు (అ) తమ అవతరణకు చెందిన ప్రకటనలు చేయగానే ప్రపంచములో విద్యావంతుల ఒక సమూహము వారికి తోడుగా నిలిచి వారిని అనుసరించినది. ఈ విద్యావంతులు ఉలమాలలో నుండి కూడ గలరు. ధనికులలో నుండి గలరు, ఆంగ్ల విద్యనభ్యసించిన వారిలో నుండి కూడ గలరు, ఈ విషయమును ప్రస్తావిస్తూ వారు (రజి) ఇలా తెల్పిరి. ప్రభావంతమైన, ఆకర్షవంతమైన శక్తి మూడు విషయాల ద్వారనే లభిస్తుంది. ఒకటి విశ్వాసం ద్వారా ఏర్పడుతుంది, లేదా విద్య ద్వారా ఏర్పడుతుంది. లేదా ధనము ద్వారా ఏర్పడుతుంది. అల్లాహ్ తాలా ఈ మూడు రకాల వ్యక్తులను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌నకు అందించిరి. (తఫ్సీరే కబీర్ సంపుటి9, పుట 139-140)

ఇతరులచే ప్రశంసలు పొందు వ్యక్తులను కూడ అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు ఆరంభ కాలంలోనే అందించెను. ఒక విధముగా చెప్పదలచినచో హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ హుల్ అవ్వల్ (రజి) వివేకతను నేడు కూడ ఆధారముగా చూపడం జరుగుతుంది. అహ్మదీయేతర ఉలమాలు కూడ వారి(రజి) వైద్యంను నేటికి కొనసాగిస్తున్నారు. ఈ విషయమును గూర్చి తెల్పుచూ వారిట్లనిరి. మొత్తానికి ఆ కాలంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అన్ని వర్గాల వారు, ఉన్నత కుటుంబీకులు విశ్వసించసాగిరి.

మక్కా అవిశ్వాసుల అత్యాశలు, ఈర్ష్యను ప్రస్తావించుచు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి. ఇట్లనిరి. "అల్లాహ్ తఆలా సమకూర్చిన సంఘటనల వలన అవిశ్వాసుల హృదయములు అనుక్షణం మండిపోతుండెను. ఆ మంటను ఆర్పుకొనుటకు ఏమి చేయాలి అనే విషయం కూడ వారికి అర్థమయ్యేది కాదు. ప్రఖ్యాతి గాంచిన ప్రతి వంశములో నుండి కొందరు వ్యక్తులు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం శిష్యరికంను స్వీకరించిరి. హజ్రత్ జుబేర్ (రజి) కూడ గొప్ప వంశమునకు చెందినవారే, హజ్రత్ తల్హా (రజి) కూడ గొప్ప వంశమునకు చెందినవారే. హజ్రత్ ఉమర్ (రజి) కూడ గొప్ప వంశమునకు చెందినవారే, హజ్రత్ ఉస్మాన్ (రజి) కూడ గొప్ప వంశమునకు చెందినవారే, హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి) కూడ గొప్ప వంశమునకు చెందినవారే. అదే విధముగా హజ్రత్ ఉమ్రూ బిన్ ఆస్(రజి), మరియు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ (రజి) కూడ గొప్ప వంశాలకు చెందినవారే. పైగా మక్కాకు చెందిన గొప్ప వంశానికి చెందినవారు. ఉమ్రూ (రజి) తండ్రి ఆస్ వ్యతిరేకించినప్పటికి వారి కుమారుడు ఉమ్రూ మాత్రం ఇస్లాంను స్వీకరించెను. వలీద్ వ్యతిరేకించినప్పటికి ఖాలిద్ ఇస్లాంను స్వీకరించెను. మొత్తానికి వేలాది మంది ఇస్లాంనకు శత్రువులుగా యుండేవారు. కాని వారి కుటుంబీకులు స్వయముగా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పాదములలో లొంగిపోయిరి. అటువంటి వారు రణ రంగములో తమ తండ్రులకు, బంధువులకు విరుద్ధంగా ఖడ్గములు లేవనెత్తిరి." (తఫ్సీరే కబీర్ సంపుటి 9, పుట 588)

హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి) ఎబిసీనియా వైపు ప్రస్థానం చేయడం మరల అక్కడి నుండి తిరిగి మక్కాకు రావడం వంటి ఘటనలు కూడ ప్రస్తావనలో గలవు. హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి) ఆరంభకాలంలోనే ఇస్లాంను స్వీకరించిరి. ఇబ్నె ఇస్‌హాఖ్ దృష్టిలో 13

మంది తర్వాత హ॥జ్రత్ ఉస్మాన్ బిన్ మజ్ఊన్ ఇస్లాంను స్వీకరించిరి. వారు మరియు వారి కుమారులు సాయిబ్ ముస్లిముల ఒక బృందముతో ఎబిసీనియా వైపు మొదటి ప్రస్థానము చేసిరి. ఎబిసీనియాలోనే వుండగా ఖురైషీలు విశ్వసించారని వారికి వార్త అందెను. అప్పుడు వారు తిరిగి మక్కాకు చేరుకుంటిరి. ఇబ్నే ఇస్హాఖ్ ఇలా తెల్పిరి. ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో పాటు మక్కా వారందరు కలసి సజ్దా చేయు విషయం వారికి తెలియగానే ఎబిసీనియా నుండి వారు మక్కాకు తిరుగు ప్రయాణం చేసిరి. అలా సజ్దా ఎందుకు చేశారు అనే విషయమును గూర్చి నేను గత కొన్ని వారముల క్రితమే ఎంతో వివరణాత్మకముగా ప్రస్తావించడం జరిగింది. మొత్తానికి వారు ఒకర్రె కాకుండా వారితో పాటు ఇతరులు కూడ మక్కాకు తిరుగు ప్రయాణం చేశారు. కాని మక్కా చేరుకున్న తర్వాత ఈ వార్త అసత్యమని వారికి తెలిసెను. అప్పుడు తిరిగి ఎబిసీనియా వైపు మరల ప్రస్థానం చేయడం వీరికి కష్టముగా మారెను. కొన్ని కథనాల ప్రకారము కొందరు మరల ఎబిసీనియా వైపు ప్రస్థానం కూడ చేశారు. ఏ ఒక్కరి అభయం లేకుండా మక్కాలో ప్రవేశించుటకు భయపడువారందరు మరల ఎబిసీనియా వైపు ప్రస్థానం చేసినట్లు కూడ కొన్ని కథనాలలో గలదు. మొత్తానికి అక్కడికి వచ్చిన వారిలో అనేకులు మక్కా నగరం బయటనే వేచి ఉండిరి. ఒక్కొక్కరికి అభయం దొరకసాగగా వారు తిరిగి మక్కాలో ప్రవేశించసాగిరి. కావున కొందరు తిరిగి వెళ్లిపోగా మరి కొందరు రక్షణ ఒప్పందముచే మక్కాలో ప్రవేశించిరి. ఈ క్రమంలోనే హ॥జ్రత్ ఉస్మాన్ బిన్ మజ్ఊన్ రజియల్లాహు తఆలా అన్హు వలీద్ బిన్ ముఘీరహ్ రక్షణలో మక్కాలో ప్రవేశించిరి. మరల ఇబ్నే ఇస్హాఖ్ ఇలా తెల్పిరి. మక్కాకు చేరుకున్న తర్వాత ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం, వారి అనుచరులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిని తీవ్ర హింసకు గురి చేయుచున్నారని వారికి హ॥త్రజ్ ఉస్మాన్ బిన్ మజ్ఊన్ (రజి) కు తెలియగానే , వలీద్ బిన్ ముఘీరహ్ అభయంలో రాత్రింభవళ్ళు సుఖముగా, శాంతముగా ఉన్నటు వంటి ఉస్మాన్ బిన్ మజ్ఊన్ (రజి) ఇట్లనిరి. దేవుని ప్రమాణం! నేను రాత్రింభవళ్ళు ఒక అన్యారాధుని అభయంలో సుఖముగా గడుపుచున్నాను. కాని నా మిత్రులకు, నా వంశీయులకు దైవ మార్గంలో కష్టాలను అనుభవించవలసి వస్తుంది. మొత్తానికి నాలో ఏదో చెడు ఉన్నది. అందుకే ఇలా ఉన్నాను అని భావించి వారు(రజి) వలీద్ బిన్ ముఘీరహ్ వద్దకు వెళ్ళి ఇట్లనిరి. ఓ అబ్దుశంస్! (ఇది వలీద్ బిరుదు) నేను మీ అభయంలో ఉన్నాను. మీరు మీ బాధ్యతను ఎంతోచక్కగా నెరవేర్చినారు. కాని నేను ఇకపై మీ అభయం నుండి బయటికి వచ్చి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వెళ్ళిపోయాలని భావిస్తున్నాను, ఎందుకనగా నా కొరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులలో ఒక ఆదర్శం గలదని విన్నవించుకొనిరి. ఉస్మాన్ బిన్ మజ్ఊన్ తండ్రికి వలీద్ చాలా సమీప బంధువు. అప్పుడు వలీద్ ఇలా అనిరి. ఓ నా సోదరుని కుమారుడా! నీకు నా అభయంలో ఉండడం వలన ఏమైన బాధ కలిగినదా? లేక ఎవరైనా అవమానించినారా? అని వలీద్ ప్రశ్నించెను. హ॥జ్రత్ ఉస్మాన్ ఇట్లనిరి. అలా కాదు. అల్లాహ్ తఆలా రక్షణ నాకు సరిపోవును. కావున నేను మీ అభయంలో నుండి బయటికి వచ్చి అల్లాహ్ అభయంలో ఉండాలని భావిస్తున్నాను అని సమాధానమిచ్చిరి. అటులైనచో నేను నీకు ఎలా అందరి సమక్షంలో అభయంను ఇచ్చినానో అదే విధముగా నా అభయంను తిరిగి తీసుకున్నట్లు ప్రకటించుటకు ఖానా కాబా వద్దకు రమ్ము అని తెల్పిరి. అందుకు హ॥జ్రత్ ఉస్మాన్ (రజి) కూడ వారి వెంట నడిచి ఖానా కాబాకు చేరుకొనగా, అప్పుడు వలీద్ ఇట్లనెను. ఇతడు ఉస్మాన్. ఇతడు నా అభయంను తిరిగి నాకు అప్పగించుటకు ఇక్కడి వచ్చినాడని ప్రకటించెను. అప్పుడు ఉస్మాన్(రజి) కూడ ఇతడు సత్యమునే పలుకుచున్నాడు, నిశ్చయముగా నేను ఇతనిని అనగా వలీద్‌ను వాగ్దానములను నెరవేర్చుటలో సత్యవంతునిగా, అభయం మిచ్చుటలో గొప్పవారిగా పొందినాను, కాని నేను అల్లాహ్ అభయంలో కాకుండ మరెవరి అభయంలో ఉండడానికి ఇష్టపడడం లేదు. అందుకే నేను వలీద్ అభయంను తిరిగి ఇచ్చివేస్తున్నాను అని ప్రకటించిరి. ఆ తరువాత హ॥జ్రత్ ఉస్మాన్(రజి) తిరిగి వచ్చిరి. (ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 589-590)

ఎబిసీనియావైపు చేసిన ప్రస్థానంను గూర్చి అనేక మంది అనుచరుల ప్రస్తావనలో వివరముగా ప్రస్తావించడం జరిగింది. కావున ఇక్కడ సంక్షిప్తముగా మరల మీ ముందు ప్రస్తావించెదను. హ॥జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) గారు ఈ విషయాన్ని చరిత్రకు చెందిన అనేక రచనలను ఆధారం చేసుకొని ఈ విధముగా తెల్పిరి. ముస్లిముల బాధలు తీవ్ర స్థాయికి చేరినప్పుడు, ఖురైషీలు హింసించుటలో హద్దులు దాటినప్పుడు ముస్లిములు ఎబిసీనియా వైపు ప్రస్థానము చేయాలని ఆంహ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. ఎబిసీనియా చక్రవర్తి ఎంతో నీతి నిజాయితి పరుడని, న్యాయబద్ధుడని, అతని రాజ్యంలో ఎవరికి అన్యాయం జరుగదని కూడ వారు తెలిపిరి. నాటి హబ్షా నేటి ఎబిసీనియాగా పిలువబడుతుంది. ఇది ఆఫ్రికా ఖండంలో తూర్పు ఉత్తర భాగంలో ఉంటుంది. దక్షణ అరబ్‌కు పూర్తి ఎదురుగా ఉంటుంది. ఈ రెండు దేశాల మధ్య ఎర్ర సముద్రం తప్ప మరే దేశం లేదు. ఆ కాలంలో ఎబిసీనియాలో ఒక పటిష్టమైన క్రైస్తవ చక్రవర్తిత్వం కొనసాగుచుండెను. ఆ దేశ చక్రవర్తిని నజాషి అని పిలుచుకునేవారు. నేటికి కూడ ఆ దేశ పాలకుడిని నజాషి అనే పేరుతో పిలుస్తుంటారు. ఎబిసీనియాతో అరబ్ వారు వ్యాపారం నిర్వహించేవారు. నాటి నజాషి చక్రవర్తి యొక్క అసలు పేరు అస్హమ. ఎంతో న్యాయబద్ధుడు, ధర్మబద్ధుడు, ముందుచూపు గలవాడు, అంచంచల ధీరశాలి. మొత్తానికి ముసల్మానుల బాధలు తీవ్ర స్థాయికి చేరినప్పుడు ఎవరెవరికి స్థోమతో ఉండునో వారు ఎబిసీనియా వైపు ప్రస్థానం చేయండి అని ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశానుసారం ప్రవక్తృత్వ 5వ సం॥లోని రజబ్ నెలలో పదకొండు మంది పురుషులు నలుగురు స్త్రీలు ఎబిసీనియా వైపు బయలు దేరిరి. వారిలో ప్రముఖులు కూడ ఉండిరి. హ॥జ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ (రజి) మరియు వారి సతీమణి హ॥జ్రత్ రుఖియా(రజి) బిన్త్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం, అబ్దురహ్మాన్ బిన్ ఔఫ్(రజి), జుబైర్ బిన్ అల్ అవామ్(రజి), అబూ హుజైఫా(రజి) బిన్ ఉత్బా, ఉస్మాన్ బిన్ మజ్ఊన్ (రజి), ముసైబ్ బిన్ ఉమైర్ (రజి), అబూ సల్మా (రజి) బిన్ అబ్దుల్ అసద్, మరియు వారి సతీమణి ఉమ్మే సల్మా(రజి). ఇచట ఒక విచిత్రమైన విషయమేమనగా ఆరంభములో ప్రస్థానము చేసిన వలసదారులలో శక్తివంతమైన ఖురైష్ తెగలకు చెందిన వారు ఎక్కువగా, బలహీనులు తక్కువగా ఉండిరి. తద్వారా రెండు విషయములు స్పష్టమగును. ఒకటి శక్తివంతమైన తెగలు కూడ ఖురైషీల హింసలను ఎదుర్కొంటుండెను. రెండవది బలహీనులు అనగా బానిసలు మొదలగు వారు అప్పుడు ఎంత నిస్సహాయులు, అచేతనంగా యుండిరనగా వారికి ప్రస్థానము చేయు యోగ్యత కూడ లేకుండెను. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 146-147)

ఈ సంఘటనను హ॥జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హు తమ పద్ధతిలో ఇట్లు తెలిపిరి. వీరు (రజి) ఉస్మాన్ బిన్ మజ్ఊన్ (రజి) మక్కాలో అభయం తీసుకోవడం మరియు వలీద్ బిన్ రబీఅ ఘటనను గూర్చి తెల్పుచూ ఇలా పేర్కొనిరి. ఉస్మాన్ బిన్ మజ్ఊన్ (రజి) వలీద్ బిన్ ముఘీరహ్ అభయంను తిరిగి వారికి అప్పగించిన విషయం ముందే ప్రస్తావించడం జరిగింది. మరల వారిట్లు తెల్పిరి. మక్కాలో ఖురైష్‌ల దౌర్జన్యం హద్దులు మీరినప్పుడు ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ అనుచరులను ఏకం చేసి, వారికి ఇలా ఉపదేశించిరి. పశ్చిమమున

సముద్రంను దాటిన తరువాత ఒక దేశం గలదు. ఆ దేశంలో దేవున్ని ఆరాధించుకోవడంలో ఎవరికి ఎలాంటి ఆటంకం లేదు. మతం మారినందున ఎవరిని హత్య చేయరు. ఆ దేశానికి ఒక న్యాయబద్ధుడైన చక్రవర్తి గలడు. కావున మీరు అందరు ప్రస్థానం చేసి అక్కడికి చేరుకొనుము. బహుశా ఆ దేశం మీ కొరకు సౌకర్యవంతముగా ఉండును అని కూడ తెల్పిరి. ఫలితముగా కొందరు ముసల్మాను పురుషులు, స్త్రీలు తమ కుటుంబ సభ్యులతో కలసి ఎబిసీనియ వైపు ప్రస్థానం చేసిరి. వారు మక్కా నుండి బయటికి వెళ్ళడం అంత సులవైన విషయం కాదు. వారు తమ దేశంను వీడడంలో చాలా ఉద్వేగంనకు గురి అయినారు. ఇది సాధారణ విషయం కాదు. మక్కాలో ఉన్నవారు తమను తాము ఖానా కాబాకు కాపలదారులుగా భావించేవారు. అలాంటి వారు మక్కాను విడిచి ఇతర దేశాలకు వలస వెళ్ళడం తట్టుకోలేని బాధను కల్గిస్తుండెను. మక్కా నుండి వలస వెళ్ళినచో ప్రపంచములో ఎక్కడ తల దాచుకొను స్థలం దొరకదని వారు భావించేవారు. కావున మక్కా నుండి వారు బయలు దేరుట చాలా దుఃఖకరమైన సంఘటన. వారు ప్రస్థానంను కూడ చాటుమాటుగా చేయవలసి యుండెను. చాటుగా వెళ్ళవలసి యుండెను. ఎందుకనగా ఒకవేళ మక్కా వారికి తెలిసినచో వారు మక్కా నుండి బయటికి వెళ్ళనిచ్చేవారు కాదు. కావున వారు తమ బంధువు మిత్రులను కూడ చివరి సారిగా చూసుకోలేక పోవుచుండిరి. వారు తమ బంధువు మిత్రులను కలసుకొని రహస్యముగా ప్రస్థానం చేయుటకు కూడ అవకాశంను పొందలేక పోయిరి. వారి మనసులు ఎంతో బాధకు గురయ్యేను. వారిని చూచినవారు కూడ వారి బాధను తట్టుకోలేక పోయిరి. వీరి ప్రస్థానం గూర్చి తెలుసుకున్న ఇతరులు కూడ వీరి ప్రస్థానం వలన చాలా బాధకు లోనైరి. ఈ బృందము బయలు దేరేటప్పుడు అప్పటికి అవిశ్వాసునిగా, ఇస్లాం బద్ధ శత్రువుగా ఉండి ముసల్మానులను ఇబ్బందులకు గురి చేయునట్టి హజ్రత్ ఉమర్ అనుకోకుండా ఆ బృందములోని కొందరి వ్యక్తులకు తారసపడిరి. వారిలో ఉమ్మె అబ్దుల్లాహ్(రజి) నామము గల ఒక మహిళ అనుచరురాలు కూడ యుండిరి. సర్దిన వస్తువులు, సిద్ధముగా యున్న వాహనాలను చూచి వీరు మక్కాను వీడి వెళ్లిపోవుచున్నారని వారికి అర్థమైనది. ఓ ఉమ్మె అబ్దుల్లాహ్! ఇది వలసకు సన్నద్ధమైన సామాగ్రిగా కనిపించుచున్నదని ఉమర్ (రజి) వారితో అనిరి. అందుకు ఉమ్మె అబ్దుల్లాహ్ ఇట్లనిరి. అవును! అల్లాహ్ ప్రమాణముగా! మేము మరో దేశమునకు వెళ్లిపోవుచున్నాము. ఎందుకనగా మీరు మమ్ములను చాలా బాధ పెట్టారు, మాపై ఘోర హింసలకు పాల్పడ్డారు. అల్లాహ్ తఆలా మా కొరకు ఏదేని సౌకర్యము లేదా వెసులుబాటు ఏర్పాటు చేయనంత వరకు మేము మా స్వదేశానికి తిరిగి రాము. ఉమ్మె అబ్దుల్లాహ్ ఇంకా ఇట్లనిరి. సరే, అల్లాహ్ మీకు తోడుగా యుండుగాక! అని ఉమర్ బదులిచ్చిరి. ఉమర్ అలా చెప్పునప్పుడు వారి మాటలలో కూడ బాధ కనిపించుచుండెను. అల్లాహ్ మీ వెంట ఉండును అని ఉచ్చరించిన పదాలలో కూడ ఒక ఆవేధభరిత బాధ ఉండెను. వాస్తవానికి అప్పటి వరకు ఉమర్ ఇస్లాంకు బద్ధ శత్రువుగానే ఉండిరి. కాని వీరి ప్రస్థానంను చూసి ఆవేధనకు లోనైనారు. దేవుడు మీతో ఉండును గాకా! అని ఉచ్చరించి న పదాలలో ఒక బాధ గలదు. అంతకు ముందు నేను ఎన్నడు ఆ బాధను వారిలో గుర్తించలేదు. ఆ తరువాత ఉమర్ వెంటనే తన ముఖము త్రిప్పుకొని అక్కడి నుండి వెళ్లిపోయిరి. ఈ సంఘటన వలన వారి మనసు తీవ్రంగా గాయపడినట్లు నేను గమనించితిని.

మొత్తానికి మక్కా వారికి ముసల్మానుల ప్రస్థానం గూర్చి తెలిసినప్పుడు వారు వారిని వెంబడించుటకు ప్రయత్నించిరి. ఈ క్రమంలోనే వారు సముద్రం వరకు వెళ్ళిరి కాని వారు సముద్రం వరకు చేరుకునే వరకు ముసల్మానులు ఎబిసీనియాకు వెళ్లిపోయిరి. మక్కా వారికి ఈ విషయం తెలియగానే ఒక బృందమును ఎబిసీనియా పంపి, అక్కడి చక్రవర్తిని ముస్లిములకు వ్యతిరేకంగా రెచ్చగొట్టి, ముస్లిములను మక్కా వారికి అప్పగించాలని ఒత్తిడి పెంచాలని భావించిరి. ఈ బృందము ఎబిసీనియాకు చేరుకొని చక్రవర్తిని, మంత్రులను బాగా రెచ్చగొట్టిరి. కాని అల్లాహ్ తఆలా ఎబిసీనియా చక్రవర్తికి నిలకడ ప్రసాదించెను. మక్కా వాసులు పట్టుబట్టినా, మంత్రులు మొరపెట్టుకున్నా ముస్లిములను అవిశ్వాసులకు అప్పగించుటకు అతడు ఒప్పుకోలేదు. మంత్రులు కూడ మక్కా వారి మాటలకు లోనై ముసల్మానులను మక్కా వారికి అప్పగించాలని చక్రవర్తిపై చాలా ఒత్తిడి తీసుకవచ్చిరి. అయినా కూడ ఆ చక్రవర్తి ముసల్మానులను మక్కా వారికి అప్పగించుటకు ఒప్పుకోలేదు. ఈ బృందము విఫలమై మక్కాకు చేరుకున్నప్పుడు ముస్లిములను తిరిగి రప్పించుటకు మక్కా వాసులు మరో ఎత్తుగడ వేసిరి. అదేమనగా మక్కా వారందరు ఇస్లాంలో చేరినారనే వార్తను ఎబిసీనియా వైపు పర్యటించే బృందములలో వ్యాపింపజేసిరి. ఈ వార్త ఎబిసీనియాకు చేరినప్పుడు అధిక శాతం ముస్లిములు ఆనందముతో మక్కాకు పయనమైరి. ఇక్కడికి చేరుకున్న తర్వాత ఈ వార్త కేవలం అసత్యమని, దురుద్దేశముతో దీనిని వ్యాపింపజేశారని, ఇందులో వాస్తవమే లేదని అవగతమైనది. కావున కొందరు తిరిగి ఎబిసీనియా వెళ్లిపోగా మరికొందరు మక్కాలోనే యుండిపోయిరి. ఇలా యుండిపోయిన వారిలో ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ కూడ ఒకరు. వీరు మక్కా కు చెందిన ఒక పెద్ద ధనవంతుని కుమారులు. ఈ సారి వారి తండ్రికి మిత్రుడైన వలీద్ బిన్ ముఘీరహ్ ఆశ్రయము కల్పించెను. కావున వారు శాంతియతంగా మక్కాలో నివసించసాగిరి. కాని ఈ కాలములో ఇతర ముస్లిములు ఇబ్బందులకు గురగుతున్నట్లు, వారిని తీవ్రంగా హింసకు గురి చేస్తున్నట్లు వారు గమనించిరి. వారొక స్వాభిమానము గల యువకులైనందున వలీద్ వద్దకు వెళ్లి మీరు మీ ఆశ్రయము తిరిగి తీసుకోగలరని అనిరి. ఎందుకనగా ఇతర ముస్లిములు ఇబ్బందులకు గురగుతుంటే నేను సుఖఃగా యుండుట నాకిష్టం లేదు. కనుక ఉస్మాన్ ఇక మీదట నా ఆశ్రయములో లేడని వలీద్ ప్రటకించెను.


ఒక రోజు అరబ్ సుప్రసిద్ధ కవి లబీద్ మక్కా నాయకుల ఎదుట కూర్చొని తన పద్యములను వినిపించు చుండెను. అతడొక పద్యపంక్తిని ఇట్లు చదివెను. وکل نعیم لا محالۃ زائل అనగా ప్రతి వరము తుదకు అంతమగును. ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ ఇట్లు స్పందించెను. ఇది సరి కాదు. ఎందుకనగా స్వర్గపు వరములు ఎన్నటికి అంతము కావు అని తెలిపెను. లబీద్ చాలా గొప్ప వ్యక్తి అయినందున ఈ సమాధానము విని అతడు ఉక్రోషంతో ఇట్లనెను. ఓ ఖురైష్ ప్రజలారా! మీ అతిథిని ఇంతకు ముందు ఇలా అవమానపరచేవారు కాదు. ఈ క్రొత్త ఆచారము ఎప్పటి నుండి మొదలైనది అని ప్రశ్నించెను. ఒక వ్యక్తి బదులిచ్చుచు ఇతడొక బుద్ధిహీనుడు, ఇతని మాటలను పట్టించుకోకు అని వేడుకొనెను. ఇందులో అవివేకమైన విషయమేమున్నది, నేను చెప్పిన విషయము నిజమే అని ఉస్మాన్ మొండికేసిరి. అప్పుడు ఒక వ్యక్తి నిలబడి ఉస్మాన్ ముఖముపై గట్టిగా పిడికిలతో గుద్దినాడు. ఫలితముగా ఉస్మాన్(రజి) ఒక కన్ను గుడ్డు బయటికి వచ్చెను. వలీద్ అప్పుడు ఆ సమావేశములో ఉపస్థితుడైయుండెను. గతంలో అతడే ఉస్మాన్‌కు అభయమిచ్చెను. ఉస్మాన్ తండ్రి మృతి చెందెను. కావున ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ తండ్రికి అతనికి దగ్గరి స్నేహితము యున్నందున మృతి చెందిన తన మిత్రుని కుమారుని ఈ దుస్థితి చూడలేక పోయెను. కాని మక్కా సాంప్రదాయము ప్రకారము అతడు ఉస్మాన్‌కు ఆశ్రయము కూడ ఇవ్వలేదు. వారికి సహకరించలేదు. అందుకే అతడు ఏమి చేయలేక పోయెను. అతి దుఃఖముతో ఉస్మాన్‌ను ఉద్దేశించి ఇట్లనెను. ఓ నా సోదరుని కుమారుడా! నీవు ఒక ధృఢమైన రక్షణలో యున్నచో నీ ఈ కన్ను గాయపడేది కాదు. కాని నీవు స్వయంగా నా ఆశ్రయమును వీడి ఈ దుర్దినము చూచితివి. అందుకు ఉస్మాన్(రజి) వలీద్‌కు ఇట్లు సమాధానమిచ్చిరి. నాతో

జరిగిన దానిని నేను కోరుకుంటిని. దెబ్బతిన్న నా కనున్నపై మీరు రోధించుచున్నారు, కాని మంచిగా యున్న నా రెండవ కన్ను నాతోటి కన్ను కు జరిగినట్లు నాకు ఎందుకు జరుగలేదని బాధపడుచున్నది. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు ఆదర్శము. వారు బాధలను భరించుచున్నప్పుడు నేనెందెకు భరించకూడదు. నాకు అల్లాహ్ సహాయము సరిపోవును. (దిబాచ తఫ్సీరుల్ ఖుర్ఆన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 20, పుట 202-205)

ఉస్మాన్ బిన్ మజ్వూన్(రజి) మరియు అరబ్‌కు చెందిన ప్రముఖ కవి లబీద్ బిన్ రబిఆల మధ్య జరిగిన ఈ ఘటణను గూర్చి చరిత్ర పుటలలో ఈ విధముగా పేర్కొనడం జరిగింది. లబీద్ అరబ్‌లోనే ప్రఖ్యాత కవి పురుషుడు. ముందుగా తెల్పినట్లు అతడు ఖురైష్‌ల సమావేశంలో ఉపస్థితుడై ఉండెను. ఆ

మయంలో హ్రజత్ ఉస్మాన్ బిన్ మజ్వూన్ (రజి) అక్కడే కూర్చొని యుండిరి. లబీద్ తన కవితలోని మొదటి ఈ పంక్తిని చదివి వినిపించెను. آلَا كُلُّ شَيْءٍ مَّا خَلَا اللهَ بَاطِلٌ అనగా జాగ్రత్తా! అల్లాహ్ తప్ప ప్రపంచములో ఉన్న వన్నియు తాత్కాలికమే. అప్పుడు హ్రజత్ ఉస్మాన్ (రజి) నీవు సత్యమును పలికితివి అని కొనియాడిరి. ఆ తరువాత లబీద్ మరొక పంక్తిని وكل نعيم لا محالة زائل చదివి వినిపించిరి. నిశ్చయముగా ప్రతి వరము అంతమగునదే. అప్పుడు హ్రజత్ ఉస్మాన్ (రజి) నీవు పలుకునది అసత్యము. ప్రజలు ఉస్మాన్ (రజి) వైపు చూసి లబీద్‌తో నీవు మరల ఆ పంక్తిని చదువుము అని కోరగా, లబీద్ రెండవసారి ఆ పంక్తిని చదువి వినిపించెను. హ్రజత్ ఉస్మాన్ (రజి) గతంలో వలే ముందుగా బలపర్చి ఆ తరువాత తిరస్కరించిరి. ఆపై స్వర్గపు వరములు ఎన్నడు అంతము కావని వివరించెను. అప్పుడు కవి అయినటు వంటి లబీద్ ఓ ఖురైష్ నాయకులారా! మీ సమావేశాలు గతంలో ఇలా ఉండేవి కాదు గదా! అని ఆవేదన వ్యక్తపర్చెను. అంతలోనే అక్కడ ఉన్నటువంటి వారిలో నుండి ఒక మూర్ఖుడు లేచి నిలబడి హ్రజత్ ఉస్మాన్ (రజి) కన్నుపై గట్టిగా కొట్టెను. ఫలితముగా వారి (రజి) కన్ను నీలం రంగులోకి మారింది, పైగా వాపు కూడ వాచింది. అప్పుడు అక్కడ ఉన్నటువంటి వారిలో మరొకరు హ్రజత్ ఉస్మాన్(రజి)తో ఉస్మాన్! నిశ్చయముగా నీవు ఒక పటిష్టమైన అభయంలో ఉండేవాడివి. ఇప్పుడు కల్గిన బాధకు ఆ సమయంలో నీ కన్నులు అలాంటి బాధకరమైన పరిస్థితుల నుండి క్షేమముగా ఉండేవి. అందుకు ఉస్మాన్ (రజి) ఇలా సమాధానమిచ్చిరి. దేవుని అభయం అన్నిటికంటే చాలా సురక్షితమైనది, చాలా గౌరవమైనది. నా రెండవ కన్ను కూడ మొదటి కన్ను వలే ఎందుకు బాధను అనుభవించడం లేదని బాధపడుచున్నది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి (స) అనుచరుల నడవడిక నాపై విధిగావింపబడినది. అప్పుడు వలీద్ ఇట్లనెను. నా అభయంలో నీకు వచ్చిన నష్టమేమిటి?.అందుకు హ్రజత్ ఉస్మాన్ (రజి) నాకు అల్లాహ్ అభయం కన్న మరెవరి అభయం అవసరం లేదు. (ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 590)

ఇది వారిలో ఉన్నటువంటి విశ్వాసం. తమ మిత్రులు బాధించబడుచున్నచో మనం ఎందుకు సుఖముగా ఉండాలని వారు



ఆలోచించేవారు. పైగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల వారికి అమితమైన అభిమానం గలదు. కావున హుజూర్ (స) బాధలో ఉండగా నేను ఎందుకు విశ్రాంతిగా ఉండాలని వారు భావించేవారు. అనుచరుల పరిస్థితులను చూసి కూడ వారు (రజి) చాలా బాధపడేవారు.

హ్రజత్ ముస్లిహ్ మౌవూద్ రజి. ఇట్లనిరి. ఉస్మాన్ బిన్ మజ్వూన్ పవిత్ర ఖుర్ఆన్ విన్నందున, ఇస్లాం బోధన తెలిసినందున, పవిత్ర ఖుర్ఆన్ పఠించినందున కవుల పద్యములలో వాస్తవము లేదని వారికి తెలిసినది. మరల వారు (రజి) ఇలా తెల్పిరి. స్వయంగా లబీద్ కూడ ఇస్లాంలో చేరిన తర్వాత ఇదే పద్ధతిని అవలంభించెను. ప్రఖ్యాత కవుల క్రొత్త పద్యములు నాకు పంపాలని ఒకప్పుడు హ్రజత్ ఉమర్ రజి గవర్నరుకు సమాచారమివ్వగా ఆ గవర్నర్ లబీద్‌ను క్రొత్త కవితలను వ్రాసి ఇవ్వగలరని కోరగా, లబీద్ పవిత్ర ఖుర్ఆన్‌లోని కొన్ని సూక్తులను వ్రాసి పంపెను.

హ్రజత్ ఉస్మాన్‌తో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు యున్న ప్రేమ, ఆప్యాయత కూడ ఒక సంఘటనతో తెలియును. కథనములో ఇట్లు గలదు. వారు మృతి చెందినప్పుడు రసూలె కరీం వారిని ముద్దాడిరి. అప్పుడు వారి సల్లల్లాహు అలైహి వసల్లం కన్నీరు ప్రవహించుచుండెను. రాకమురాలు ఇబ్రాహీమ్ మరణించినప్పుడు వారు వారి భౌతికకాయము వద్ద ఈ పద్యము చదివిరి. الحق بسلفنا الصالح عثمان ابن مظعون అనగా మా ప్రియమైన సత్పురుషుడు ఉస్మాన్ బిన్ మజ్వూన్ సత్సంగములో చేరుము. (ఫజాయిలుల్ ఖుర్ఆన్ భాగం 4, అన్వారుల్ ఉలూమ్ సంపుటి 12, పుట 456).

హ్రజత్ ఉస్మాన్ బిన్ మజ్వూన్ మదీనా ప్రస్థానపు సంఘటన ఇట్లు గలదు. హ్రజత్ ఉస్మాన్ బిన్ మజ్వూన్ (రజి) మరియు హ్రజత్ ఖదామ బిన్ మజ్వూన్ (రజి) మరియు హ్రజత్ సాయిబ్ బిన్ ఉస్మాన్ (రజి) మదీనాకు ప్రస్థానం చేసిన తరువాత హ్రజత్ అబ్దుల్లాహ్ బిన్ సలమా అజ్లాని(రజి) గృమములో బస చేసిరి. మరొక కథనము ప్రకారం వీరందరు హ్రజత్ హిజామ్ బిన్ వదీయా (రజి) గృహములో బస చేసినట్లు గలదు. ముహమ్మద్ బిన్ ఉమర్ వాఖిది ఇట్లు తెలిపిరి. మజ్వూన్ కుటుంబ పరుషులు, స్త్రీలు అందరు కలిసి ప్రస్థానము చేసినప్పుడు మక్కాలో వారి కుటుంబ సభ్యులు ఎవరు లేకుండిరి. హ్రజత్ ఉమ్మె అలా ఇట్లు తెలిపిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం, వలసదారులు మదీనాకు చేరుకున్నప్పుడు తమ గృహములో నివాసముండాలని అన్సార్ ఆశించుచుండిరి. చిట్టి వేయగా హ్రజత్ ఉస్మాన్ బిన్ మజ్వూన్ మా భాగములో వచ్చిరి. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం హ్రజత్ ఉస్మాన్ బిన్ మజ్వూన్-హ్రజత్ అబూ హౌమ్ బిన్ తైహాన్ మధ్య సోదరభావము ఏర్పాటు చేసిరి. (అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 302-303)

హ్రజత్ ఉస్మాన్ బిన్ మజ్వూన్ (రజి) మదీనా వైపు ప్రస్థానం చేసిరి. బదర్ యుద్ధములో కూడ పాల్గొనిరి. వారు అందరికంటే ఎక్కువ ఉత్సాహముతో ప్రార్థనలు సలుపే వారు. పగలు ఉపవాసముంటూ రాత్రి ప్రార్థన సలుపేవారు. తుచ్ఛ కోరికల నుండి దూరముండేవారు. స్త్రీల నుండి దూరముండుటకు ప్రయత్నించేవారు. వారు ప్రపంచమును వీడి




సంసారానికి పని రాకుండా అగుటకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుమతి కోరిరి. కాని ఇలా చేయకూడదని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి. ఈ విషయము చరిత్ర పుస్తకమైన ఉసదుల్ ఘాబలో వ్రాసి యున్నది. (ఉసదుల్ ఘాబా సంపుటి 3, పుట 590)

మరో కథనములో ఇట్లు గలదు. ఒక రోజు హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ భార్య ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సతీమణుల వద్దకు వచ్చిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం సతీమణులు మజ్‌వూన్ (రజి) భార్య శుభ్రముగా లేకుండా, మాసిపోయిన దుస్తులు ధరించి, వెంట్రుకలను సరి చేసుకోకుండా ఉన్నందున నీవు ఇలా ఎందుకు ఉన్నావు? నిన్ను నీవు అలంకరించుకొనుము, మీ భర్త కంటే పెద్ద ధనవంతుడు ఖురైష్‌లో ఎవరు లేరని అనిరి. అలా లేకున్న కూడ నీవు నీ భర్తపట్ల నిర్లక్ష్యం వహించరాదు, నీ భర్త ధనవంతుడు, కావున చక్కగా ఉండుము అని సర్ది చెప్పిరి. అందుకు బదులుగా హజ్రత్ ఉస్మాన్ భార్య ఇట్లనిరి. నా పట్ల మా వారికి ఏ మాత్రం ఆసక్తి లేదు. నా గురించి అతనిలో భావాలే లేవు. మీరు చెప్పినట్లుగా వారిలో ఎలాంటి భావాలు లేవు. వారు సదా అల్లాహ్ తఆలా ప్రార్థనలో నిమగ్నమై యుంటారు, పగలు ఉపవాసముంటారు, రాత్రి వేళలో ప్రార్థనలు సల్పుచుంటారు. మా వైపు చూడనే చూడరు. నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వచ్చిన తర్వాత పవిత్ర సతీమణులు వారికీ విషయము తెలిపిరి. ఉస్మాన్ (రజి) భార్య గాథను విన్న తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్ (రజి)ను కలుసుటకు వెళ్ళిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్‌ను కలిసి నీ కొరకు నాలో ఆదర్శము లేదా? అని ప్రశ్నించిరి. అందుకు ఉస్మాన్ (రజి) నా తల్లిదండ్రులు మీకు అంకితం గాను. మీరు ఏమి అడుగుచున్నారు. మిమ్ములనే పూర్తిగా అనుసరించాలని నేను సదా ప్రయత్నింతునని ఉస్మాన్ విన్నవించిరి. బదులుగా హుజూర్ (స) ఇట్లనిరి. నువ్వు పగలంతా ఉపవాసముంటావు, రాత్రి పూట ప్రార్థనలు చేస్తావు. అవును నేను ఇలాగే చేస్తానని వారనిరి. వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇలా చెయ్యకుము. నీ కన్నుల హక్కు నీపై గలదు, నీ శరీర హక్కు నీపై గలదు, నీ భార్యా పిల్లల హక్కు నీపై గలదు. కావున నమాజులు చదువడంతో పాటు నిద్రించుట కూడ అనివార్యమే. రాత్రి పూట అదనపు ప్రార్థనలు చేయుము. కాని నిద్రించుటక కూడ తప్పనిసరి. ఉపవాసముండుము, విడిచి పెట్టుము, అదనపు ఉపవాసము లుండదలచినచో వుండుము కాని మధ్యలో విరామం కూడ ఇవ్వవలెను. కొంత కాలము తర్వాత వారి భార్య మరల పవిత్ర సతీమణుల వద్దకు రాగా వారు పెళ్లికూతురు వలె సువాసన పెట్టుకొని యుండిరి. ఈనాడు చాలా మంచిగా అలంకరించుకున్నావు, ఏమిటని వారడిగిరి. ప్రజలకు అందుబాటులో యున్నది నాకు కూడ లభించినదని వారనిరి. అనగా వారి భర్త ఇప్పుడు వారి పట్ల ఆసక్తి చూపుచుండిరి.

(అత్తబుకాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 302)

హజ్రత్ ఆయిషా రజి ఇట్లనిరి. ఈ విషయము గురించి కథనములో ఇట్లు గలదు. హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్‌ను పిలిపించి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నువ్వు నా పద్ధతిని ఇష్టపడవా? వారిట్లనిరి. అలా కాదు ఓ రసూలుల్లాహ్! నేను మిమ్ములను ఆదర్శంగా తీసుకొనుటకు ప్రయత్నింతును. అప్పుడు వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నేను నిద్రిస్తాను, నమాజ్ కూడ చదువుతాను, ఉపవాసము కూడ యుంటాను, ఒక్కోసారి వుండను, స్త్రీలను కూడ వివాహమాడుతాను, ఓ ఉస్మాన్! అల్లాహ్‌తో భయపడుము. నీపై నీ భార్యకు హక్కు గలదు, నీ అతిథి హక్కు గలదు, స్వయంగా నీ మనసు హక్కు గలదు. కావున ఒక్కోసారి ఉపవాసముండుము, ఒక్కోసారి వీడుము, నమాజ్ కూడ చదువుము, నిద్రించుము కూడ. (సునన్ అబి దావూద్, కితాబు తతవ్వా, బాబ్ మా యూమరు బిహి మినల్ ఖసది ఫి స్వలాత్, హదీస్ 1369)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ (రజి) గారు బుఖారిని ఆధారము చేసుకొని ఈ విధముగా తెలిపిరి. " సఅద్ బిన్ అబి వఖాస్ (రజి)ఇలా ఉల్లేఖించిరి. ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి) తన భార్య నుండి పూర్తిగా వేరుగా ఉండుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అనుమతిని కోరిరి. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అందుకు అనుమతిని నిరాకరించిరి. ఒకవేళ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉస్మాన్‌కు అనుమతి నిచ్చినచో మేము మా జననాంగాన్ని పూర్తిగా కత్తిరించుకొనుటకు సిద్దముగా ఉంటిమి. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 418)

బుఖారి హదీస్ యొక్క అనువాదంను నేను మీ ముందు చదువి వినిపిస్తాను. హజ్రత్ సఅద్ బిన్ అబి వఖాస్ ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ ఉస్మాన్ (రజి) తబత్తల్ (పూర్తిగా ఏకాంతముగా ఉండుట) కొరకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను అనుమతి కోరిరి. కాని రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అందుకు అనుమతిని నిరాకరించిరి. సహి బుఖారి కితాబున్నికాహ్‌కు చెందిన హదీస్ ఇది. ఇక్కడ కూడ ఈ విధముగానే లిఖించబడింది. ఒకవేళ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉస్మాన్ బిన్ మజ్‌వూన్‌కు అనుమతి నిచ్చినచో మేమందరం ప్రపంచాన్ని వీడి సన్యాసంను అవలంబించేవారము. (సహి బుఖారి కితాబున్నికాహ్, హదీస్ 5073)

హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారు మరల ఇట్లు వ్రాసిరి. ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి) బనూ జమ్‌హా తెగకు చెందినవారు. పూర్తిగా సాధు లక్షణం గలవారు. వారు మూర్ఖత్వపు కాలంలోనే మద్యపానంను తిరస్కరించేవారు. ఇస్లాంను స్వీకరించుటకు ముందు ఏనాడు కూడ వారు మద్యంను సేవించలేదు. ఇస్లాం స్వీకరించిన తరువాత కూడ ఏకాంతముగా జీవితం కొనసాగించాలని ప్రయత్నించిరి. కాని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లాంలో సన్యాసత్వం లేదని తెల్పిరి. కావున అందుకు హుజూర్ (స) అనుమతించలేదు. (సీరత్ ఖాతమున్నబీయ్యీన్ పుట 124)

ఈ ప్రపంచములో జీవించుమని ఇస్లాం బోధిస్తుంది. ఈ ప్రపంచములో ఉన్నటువంటి అనుగ్రహాలను, అనగా అల్లాహ్ తాలా సృష్టించిన ఈ అనుగ్రహాల నుండి ప్రయోజనం పొందుము కాని అల్లాహ్‌ను మరిచిపోకుము అని బోధిస్తుంది. ఈ విషయం ఎల్లప్పుడు మన ముందు ఉండాలి.

హజ్రత్ ఖదామా బిన్ మజ్‌వూన్(రజి) ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్(రజి) హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి)ను అనుకోకుండా ఒకసారి తారసపడిరి. ఇరువురు తమ తమ ఒంటెలపై

| హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఉపదేశములు | "మీకు ఇహలోక పరలోక సాఫల్యము కలగాలని, ప్రజల హృదయాలను జయించాలని మీరు ఆశించుచున్నచో పవిత్రతను ఆచరించుము. తమను తాము చక్కదిద్దుకొని ఇతరులకు ఆదర్శముగా నిలువగలరు. అప్పుడు మీరు సఫలమగుదురు." (ఖుత్బా జుమా 1 జనవరి 216) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat Ahmadiyya Vizag (A.P)*

| **ఇమామ్ వాఖ్యములు** | **"ముస్లిములు పవిత్ర ఖుర్‌ఆన్‌ను సంపూర్ణముగా ఆచరించనంత వరకు వారెలాంటి అభివృద్ధి సాధించరు" (మల్ఫూజాత్ సంపుటి 4 పుట 379)** |
|---|---|

దుఆ ఆశించువారు: *Mahmood Ahmad Babu sb, Ameer Zila, Mahaboob Nagar, (Telangana)*

ప్రయాణించు చుండిరి. అసాయా అనే ఒక పర్వత లోయలో వీరు తారసపడ్డారు. అసాయ అనే ప్రదేశం జుల్ హులైఫా తరువాత జుహఫా మార్గంలో మదీనా నుండి 77 మైళ్ళ దూరంలో ఉంది. వారు తారసపడిని ప్రాంత దూరమును ఇక్కడ వివరించడం జరిగింది. మొత్తానికి హజ్రత్ ఉమర్ (రజి) ఒంటె హజ్రత్ ఉస్మాన్ (రజి) ఒంటెను ఢీ కొట్టినది. చాలా సమీపంలోకి వచ్చినందున ఢీకొట్టినది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒంటే బృందానికి చాలా ముందుగా వెళ్ళుచుండెను. హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ ఇట్లనిరి. ఓ సమస్యను నిరోదించువాడా! నీ వలన నాకు బాధ కల్గినది. ప్రయాణికులు సేదతీరుటకు బస చేయుచుండగా హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ (రజి) సమీపంను వచ్చిరి. ఓ అబూ సాయిబ్! అనగా ఓ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్! అల్లాహ్ తాలా నిన్ను క్షమించుగాకా! నీవు నన్ను ఏ పేరుతో పిలిచావు, ఓ సమస్యను నిరోదించు వాడా! అని కదా అని ప్రశ్నించిరి. అందుకు ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి) నేను ఏ పేరుతో నిన్ను పిలిచినానో ఆ పేరును నీకు నేను పెట్టలేదు. స్వయముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీకు ఆ పేరును పెట్టినారు. మరల ఇట్లనిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బృందానికి ముందు వరసలో ఉన్నారు. ఆ సమయంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు ముందుగా ప్రయాణంచుచుండిరి. ఆ తరువాత ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ ఇట్లనిరి. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందుగా ప్రయాణిస్తున్నారు. కావున ఒకవేళ అడుగ దలచుకున్నచో వెళ్ళి అడుగుము అని తెల్పిరి. మరల ఇలా ఉల్లేఖించబడింది. ఒకసారి వారు (రజి) మా వద్ద నుండి వెళ్ళుచుండగా అనగా ఒకసారి మేము రసలూల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్ద క ఊర్చొని ఉండగా హజ్రత్ ఉమర్ (రజి) అక్కడి నుండి వెళ్ళుచుండిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ సమస్యను నిరోదించువాడా! అని పలికిరి. ఇలా పలుకుతూ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సంజ్ఞ చేసిరి. నీ మధ్యలో, సమస్య మధ్యలో ఒక ద్వారముండును. ఈ వ్యక్తి మీ మధ్యలో ఉన్నంత వరకు ఆ ద్వారము చాలా గట్టిగా మూయబడి ఉండును.

అనగా హజ్రత్ ఉమర్ (రజి) జీవించి ఉన్నంత కాలం ఇస్లాంలో ఎలాంటి విపత్తు తల ఎత్తదు. చరిత్ర కూడ ఈ విషయాన్ని బలపరుస్తుంది. వీరి తరువాత కాలంలోనే అనేక విపత్తులు ఇస్లాంలో ఉద్భవించాయి.

హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్ (రజి) హజ్రత్ ఉమర్ (రజి)ను ఓ సమస్యను నిరోధించువాడా! అని పిలిచిన విషయమును గూర్చి వివరముగా ప్రస్తావించబడినది. హజ్రత్ ఉజైఫా (రజి) ఇలా ఉల్లేఖించిరి. మేము హజ్రత్ ఉమర్ (రజి) వద్ద కూర్చొని ఉన్నాము. మీలో ఎవరు విపత్తును గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్‌ను గుర్తుంచుకున్నారు అని మమ్ము వారు ప్రశ్నించిరి. అందుకు నేను అని సమాధానమిచ్చాను. ఏ విధముగానైతే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినారో ఆదే విధముగా నేను గుర్తుపెట్టుకున్నాను. అందుకు హజ్రత్ ఉమర్ (రజి) ఇట్లనిరి. నీవు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హదీస్‌ను వివరించుటలో చాలా ధైర్యశాలివి. అనగా నీకు చాలా నమ్మకం గలదు. చాలా నిరాడంబరముగా హదీస్‌లను వినిపించెదవు అని అర్థం. అప్పుడు నేను ఇలా తెలిపితిని. మానవునికి సమస్యలు అతని భార్య వలన, అతని ధనము వలన, అతని సంతానం వలన, అతని పొరుగు వారి వలన ఏర్పడుతాయి. ఇవన్నియు సమస్యలే. నమాజ్, ఉపవాస దీక్షలు, దాన ధర్మాలు, సత్కార్యములు చేయుట వలన, చెడుల నుండి దూరముండుట వలన ఈ సమస్యలు దూరమవుతాయి. అందుకు హజ్రత్ ఉమర్ (రజి) నేను వీటిని గూర్చి అడుగడం లేదు, సముద్రంలోని అలలు ఏ విధముగా ఎగిసిపడుతాయో ఆ విధముగా ఈ సమాజంలో ఎగిసిపడే విపత్తులను గూర్చి నేను అడుగుచున్నాను అని తెల్పిరి. అప్పుడు హజ్రత్ హుజైఫా (రజి) ఇలా సమాధానమిచ్చిరి. ఓ అమీరుల్ మోమినీన్! మీకు వాటి వలన ఎలాంటి అపాయం లేదు. అనగా అలాంటి విపత్తులు వలన మీకు ఎలాంటి నష్టము వాటిల్లదు. మీరు జీవించి ఉన్నంత కాలం అలాంటి విపత్తులు ఉద్భవించవు. ఎందుకనగా మీ మధ్యలో విపత్తుల మధ్యలో గట్టిగా మూసివేసిన ఒక ద్వారము గలదు. అందుకు హజ్రత్ ఉమర్ (రజి) అది తెరువబడుతుందా? లేకా పగల గొట్టబడుతుందా? అని ప్రశ్నించిరి. అందుకు వారు అది పగల గొట్టబడునని సమాధానమిచ్చిరి. అందుకు హజ్రత్ ఉమర్ (రజి) అలా అయినచో అది ఎన్నడు మూసివేయబడదు అని తెల్పిరి. ఒకవేళ ద్వారములు తెరువబడినచో మూసివేయుటకు అవకాశం ఉండును. కాని పగల గొట్టబడినచో వాటిని మూసివేయడం చాలా కష్టమగును. అనగా విపత్తులు క్రమముగా కొనసాగుతూనే ఉండును. ఒకసారి ప్రారంభం కాగా అవి ముస్లిం సమాజంలో కొనసాగుతూనే ఉండడాన్ని మనం చూస్తూనే ఉన్నాము. ఒకదాని తరువాత మరొక విపత్తు ఉద్భవిస్తూనే ఉంది. హజ్రత్ ఉస్మాన్ (రజి) కాలంలో , హజ్రత్ అలీ(రజి) కాలంలో, వారి తరువాత కాలంలో, నేడు కూడ ఈ విపత్తులు ఉద్భవిస్తూనే ఉన్నాయి. ఒకరు మరొకరి రక్తంను ప్రవహించు కోసాగిరి. నేటి కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా ఏర్పాటు చేసిన ఈ గోడ చాటుకు రావాలని వీరు ఏ మాత్రం ప్రయత్నించడం లేదు. అందుకోసమే ఈ విపత్తులు ఉద్భవిస్తూనే ఉన్నాయి. అల్లాహ్ తాలా మనందరిని వీటినుండి కాపాడును గాకా!, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ద్వారా అల్లాహ్ తాలా ఏర్పాటు చేసిన డాలు వెనుక మనందరము సురక్షితముగా ఉందుము గాకా!. మొత్తానికి ఈ విషయాలు ప్రస్తావించబడెను. హజ్రత్‌ఉమర్ (రజి) ఇలా తెల్పిరి. అలా అయినచో ఈ విపత్తులు నిలువరించబడవు. అప్పుడు మేము వారితో ఇలా అన్నాము. అక్కడ కూర్చొని ఉన్నవారు ఉల్లేకుడి అనగా హజ్రత్ హుజైఫాతో ఇలా ప్రశ్నించిరి. ఆ ద్వారము గురించి హజ్రత్ ఉమర్‌కు తెలుసునా?. అందుకు హజ్రత్ హుజైఫా (రజి) అవునని సమాధానమిచ్చిరి. వారు గత రాత్రిని గూర్చి తెలుసుకున్నట్లుగానే ఆ ద్వారమును గూర్చి ఖచ్చితముగా అవగాహనను కల్గి యున్నారు. అనగా ఖచ్చితముగా తెలుసును అని అర్థం.

(సహి బుఖారి, కితాబుల్ మవాకిత్ స్వలాత్, బాబ్ స్వలాత్, హదీస్ 525)

మదీనాలో మృతి చెందిన వలసదారులలో మొదటి వారు హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్‌వూన్. వీరు హిజ్రి రెండవ సం॥లో మృతి చెందిరి. కొందరి దృష్టిలో వీరు బదర్ యుద్ధమునకు 22 మాసముల తర్వాత మృతి చెందిరి. జన్నతుల్ బఖీలో సమాధి అయిన మొదటి వ్యక్తి వీరే.

(ఉసదుల్ ఘాబా, సంపుటి 3, పుట 591)

వీరి గురించి ఇంకా కొన్ని విషయములు కూడ యున్నవి. వాటిని తర్వాత ప్రస్తావింతును. ఇన్‌షాఅల్లాహ్.

**ఉప శాఖల వార్షిక సమావేశాలు, ఖాదియాన్**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ భారత్ దేశపు ఉపశాఖల (మజ్లిస్ అన్సారుల్లాహ్, మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య, లజ్నా ఇమా అల్లాహ్) కొరకు జాతీయ స్థాయిలలో సమావేశాలు జరుపుకొనుటకు దివి, 18, 19, 20 అక్టోబర్ 2019 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి,

కావునా ఉపశాఖల సభ్యులు, సభ్యురాల్లు ఖాదియాన్‌లో నిర్వహించబడుచున్న ఈ ఆధ్యాత్మిక సమావేశాలలో పాల్గొనుటకు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! జజాకుముల్లాహ్.

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

అల్లాహ్ తఆలా ఉనికి

(దైవ ఏకత్వము – ప్రపంచ మతాలు)

(గత సంచిక తరువాత)

నేను ఆరంభములో చెప్పినట్లు దైవ ఏకత్వముతో మానవ సమానతలు గట్టిగా ముడిపడియున్నవి.

దీని గురించి శ్రీ కృష్ణ మహరాజ్ ఇట్లనిరి.

అనగా ఓ అర్జునా! విభేదము లేకుండా మానవులందరిని ఒకేలా భావించే మానవుడు, వారి సుఃఖమును తన సుఃఖము, వారి బాధను తన బాధగా భావించువాడు అందరి కంటే గొప్ప జ్ఞానిగా పరిగణించబడును.

(భగవత్ గీతా – 6:32)

హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఇలాగే బోధించిరి. لَا یُؤۡمِنُ اَحَدُکُمۡ حَتّٰی یُحِبَّ لِاَخِیۡہِ مَا یُحِبُّ لِنَفۡسِہٖ అనగా తన కొరకు కోరినదే తన సోదరుని కొరకు కోరనంత వరకు మీలో ఒక వ్యక్తి విశ్వాసిగా పరిగణించబడలేదు.

గౌ॥ శ్రోతలారా! విచారమేమనగా మనము మన ధర్మముల ప్రియమైన బోధనలను విస్మరించినాము. మన హృదయముల నుండి దైవ ఏకత్వ కాంతి ఆరిపోయినందున పరస్పరం సోదరభావ బంధమును కోల్పోయినాము.

ఈ గాఢాంధకార, అతి భయానక కాలములో అల్లాహ్ మానవునికి మానవత్వమును బోధించుటకు, దైవ ఏకత్వ, మానవజాతి సమానత్వ పాఠము నేర్పించుటకు తమ అవతారుడు, సందేశహరుడైన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. వారు తమ ఆగమన ఉద్దేశమును తెలుపుచు ఇట్లనిరి.

"దేవుడు అతని సృష్టి మధ్య గల బంధములో ఏర్పడిన అంతరమును దూరము చేసి ప్రేమ, వినమ్రత బంధమును మరల స్థాపించుటకు, సత్యమును వ్యక్తపరచి మత యుద్ధములను అంతము చేసి సంధికి పునాది వేయాలని, ప్రపంచము నుండి కనుమరుగైన ధార్మిక సత్యములను వ్యక్తపరచి మానసిక అంధకారముల క్రింద నలిగిన ఆధ్యాత్మిక ఉదాహరణను చూపాలనే ఉద్దేశముతో అల్లాహ్ తఆలా నన్ను పంపెను".

(లెక్చర్ ఇస్లాం పుట 34)

మరో చోట వారిట్లనిరి.

"మనమందరము ముస్లిములైనను, హిందువులైనను వందలాది విభేదములున్నను ప్రపంచ సృష్టికర్త, అధినేత అయిన దేవున్ని విశ్వసించుటలో ఏకాభిప్రాయము కలిగియున్నాము. మానవ నామములో కూడ మనము ఒకేలా యున్నాము. అనగా మనమందరము మానవులనబడతాము. ఒకే దేశ నివాసులైనందున మనము పరస్పరం పొరుగువారము. కనుక నిష్కల్మషంగా సదుద్దేశముతో ఒకరు మరొకరి స్నేహితులుగా మారి ధార్మిక, ప్రాపంచిక కష్టములలో పరస్పరం సహకరించు కొనవలెను, ఒకరు మరొకరి అవయవములుగా మారి సహాయము చేయవలెను". (పైఘామె సులహ్)

గౌ॥ శ్రోతలారా! ప్రేమ, అనురాగము, మానవ సహానుభూతిలో లీనమై ఈ బాధాకర పిలుపు వైపు ఎవరు దృష్టి సారించలేదు. ప్రజలు తమ స్వార్థము, రాజకీయ లబ్ధి, బూటకపు నాయకత్వము వలన సన్మార్గమును పొందలేక పోయిరి. దీని ఫలితముగా ద్వేషము, పరస్పర అవమాన బీజనమును వారు నాటిన పంటలను కోయుటకు వారే స్వయముగా అర్హులైరి.

అహ్మదియ్య సంస్థ వ్యవస్థాపకులు అల్లాహ్ తఆలా అనుమతితో మసీహ్ మౌవూద్, దైవ సందేశహరునిగా ప్రకటించుకొని నిజమైన దైవ ఏకత్వము వైపు ప్రపంచమును ఆహ్వానించడం మొదలు పెట్టిరి. అప్పుడు అందరి కంటే ముందు ముస్లిములు, నామ మాత్రపు ఉలమాలు వ్యతిరేకించడం ప్రారంభించిరి. ఈ వ్యతిరేకత పెరిగి పెరిగి తుదకు పాకిస్తాన్‌లో అహ్మదీయులను ముస్లిములేతరులని తీర్మానించుచు ఒక ఆర్డినెన్స్‌ను కూడ జారీ చేసినారు. దీని ప్రకారము అహ్మదీయులు దైవ ఏకత్వ వాక్యము అనగా కలిమా చదవడంపై ఆంక్షలు విధించిరి. తమ మస్జిదులు, గృహములు, దుకాణముల నుండి దైవ ఏకత్వ వాక్యమును మలిపివేసే హీనమైన కార్యక్రమమును ప్రారంభించిరి. అనేక అమాయక అహ్మదీయులు హతమార్చబడిరి. ఈ పరంపర ఇప్పటికి కొనసాగుచున్నది. దైవ ఏకత్వ వాక్యము పేరున వందలాది అహ్మదీయులు కారాగారములో వేయబడిరి. బూటకపు వాజ్యముల పరంపర నేటికి కొనసాగుచున్నది.

ఈ నీచమైన చర్యలను ప్రస్తావించుచు సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె రహిమహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"వాస్తవమేమనగా వీరు కలిమాను మలపడం లేదు. వీరు తమ నామ రూపాలను చెరిపివేయుటకు సన్నాహాలు చేయుచున్నారు. వీరి సిరాలు అహ్మదీయుని హృదయము వరకు చేరలేవు. వీరెంత వరకు బాహ్య కలిమాను మలుపుతారో అంతగానే ప్రకాశవంతమైన అక్షరములు అహ్మదీయుల హృదయముపై కలిమా తయ్యిబా వ్రాయబడును. శాశ్వత జీవితము అహ్మదియ్యత్‌నకు లభించును. హృదయముల కలిమపై ప్రపంచ మలిన, దుష్టుల చేతులు పడలేవు, ఎవరు దానిని మలిపే శక్తి కలిగిలేరు". (ఖుత్బా జుమా 9 నవంబర్ 1984)

అల్లాహ్ తఆలా ఖిలాఫత్ సూక్తిలో ఖిలాఫత్ శుభములను ప్రస్తావించిన తరువాత ఫలితమిట్లు వెల్లడించెను. یَعۡبُدُوۡنَنِیۡ لَا یُشۡرِکُوۡنَ بِیۡ شَیۡـًٔا అనగా వారు నన్ను మాత్రమే ఆరాధింతురు. నాతో సమానముగా ఎవ్వరిని చేర్చరు. అనగా ఖిలాఫత్‌నకు దైవ ఏకత్వముతో గట్టి, తెగని సంబంధము యుండును.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్రాబె రహిమహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"మీ ఐక్యత ఖిలాఫత్‌పై ఆధారపడియున్నది. ఒకే సమాజమును సిద్ధము చేయు కార్యము అహ్మదియ్య ఖిలాఫత్‌నకు అప్పగించబడినదని గుర్తుంచుకొనుము. నేను ఈ మస్జిద్‌లో అల్లాహ్ తఆలా ప్రమాణము చేసి ప్రకటించుచున్నాను ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిస సమాజమును ఒకే సాంప్రదాయముగా చేయు కార్యమును ఈ కాలములో అల్లాహ్ తఆలా అహ్మదియ్య ఖిలాఫత్‌నకు అప్పగించెను. దీని నుండి తన బంధమును తెంచుకున్న వ్యక్తి ఒకే సమాజము నుండి తన బంధమును తెంచుకొనును. దీనిని గట్టిగా పట్టుకొనుము. ఇందులో ఎలాంటి ప్రమాదము లేదు. ఈ విశ్వసనీయతలో దేవునితో మీ విశ్వసనీయత గలదు. హజ్రత్ రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంతో విశ్వసనీయత గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంతో విశ్వసనీయత గలదు. ఎందుకనగా వర్తమాన ఖలీఫా తన ఉనికి పరంగా ఎలాంటి స్థాయి కలిగి లేదు. ... కాని అతడు ఏ స్థాయిలో నియమించబడెనో అల్లాహ్ తఆలా ఆ స్థాయి పట్ల స్వాభిమానము కలిగియున్నాడని అతనికి తెలుసు. ఈ అంశమును అర్థము చేసుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక పారసీక పంక్తి వాజ్ఞనము మరింత లభించును. దాని అనువాదమిట్లు గలదు.

అనగా ఓ అవివేకి నీవే ఏ శాఖపై కత్తితో దాడి చేయుచున్నావో అది ఫలములు గల నా శాఖ. తోట మాలి దానిని భరించలేడు.

ఖిలాఫతె అహ్మదియ్య ఫలములు గల శాఖ. దైవ ఏకత్వ ఫలములు కల్పించుటకు అల్లాహ్ తఆలా దానిని ప్రపంచములో మరల సశ్యశ్యామలు చేసి స్థాపించెను. దానిపై దురుద్దేశముతో, అపోహతో మీరు దాడి చేసినచో తమను తాము నాశనం చేసుకొందురు. ఎందుకనగా దీని వెనుక నిలబడి యున్న దేవుడు ప్రపంచములో ఇస్లాం అను ఏకైక ధర్మము మిగిలేంత వరకు, దైవ ఏకత్వము ప్రపంచమంతటా వ్యాపించి, ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం చివరి శాశ్వత ప్రవక్తగా విశ్వవ్యాప్తముగా స్వీకరించబడేంత వరకు ప్రపంచము నుండి ఖిలాఫత్‌ను అంతమొందించు విషయమును ఎన్నడు భరించలేడు. అల్లాహ్ ఇలాగే చేయుగాక"!

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"శాంతిని ప్రసాదించువాడు, తన విశిష్టతలు, ఏకత్వముపై నిదర్శనములను స్థాపించువాడు దేవుడే. నిజమైన దేవున్ని విశ్వసించే వ్యక్తి ఏ సమావేశములో కూడ సిగ్గుపడాల్సిన అవసరం లేదనుటకు ఇదొక సంజ్ఞ. దేవుని ముందు కూడ సిగ్గుడదు. ఎందుకనగా అతని వద్ద అద్భుతమైన నిదర్శనములుండును. కాని కృత్రిమ దేవున్ని విశ్వసించేవాడు ఆపదలో చిక్కుకొనును. అవమానపడ కూడదని, నిరూపితమైన పొరపాట్లను గుప్తముగా యుంచుకొనుటకు అతడు నిదర్శములను ప్రస్తావించే బదులు ప్రతి అవివేకమైన విషయమును రహస్యములో చేర్చును".

(ఇస్లామి ఉసూల్‌కి ఫిలాసఫి, రూహాని ఖజాయిన్ సంపుటి 10 పుట 375)

ఈ పంక్తిని వినిపించుచు సయ్యద్నా హజ్రత్ అమీరుల్ ముమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ఉపదేశించిరి.

"ఈ శాంతిని ప్రసాదించు దేవునిపై గట్టి విశ్వాసమున్నచో ప్రతి వ్యతిరేకునికి పోటీగా ధైర్యము కలుగును. ... విశ్వాసాన్ని చూడదలచినచో నేడు అహ్మదీయులలో చూడుము. (దైవ ఏకత్వ) కలిమను తన యద నుండి జారనివ్వడు. ఇప్పుడు కారాగారములను నింపివేసినారు. స్త్రీ, పురుషులు, పిల్లలు విశ్వాసము కొరకు తమ ప్రాణముల బహుమానము సమర్పించినారు. ఎందుకనగా అల్లాహ్ తఆలా వారికీ ప్రపంచములో మనశ్శాంతి ప్రసాదించెను. తన వాగ్దానము మేరకు ఎల్లప్పుడు భయ స్థితి నుండి శాంతిలో మారే దృశ్యములను చూపించినాడు. ఏ దేవుడు ఈ ప్రపంచములో తన వాగ్దానమును పూర్తి చేసినాడో ఆ దేవుడు పరలోకములో కూడ తన వాగ్దానములను పూర్తి చేయునను విషయము వారి విశ్వాసమును మరింత దృఢపరచెను.

చివరలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక ప్రకటనను వినిపించి నా ఉపన్యాసమును ముగింతును. వారిట్లు ఉపదేశించిరి.

"మా దేవుడే మా స్వర్గము. మా గొప్ప అభిరుచులు మా దేవునిలోనే గలవు. ఎందుకనగా మేము అతన్ని చూచినాము. ప్రతి అందమును అతనిలో పొందినాము. ప్రాణమివ్వవలసి వచ్చినను ఈ నిధి తీసుకోదగినది. సర్వమును కోల్పోవలసివచ్చినను ఈ వజ్రము కొనదగినది.

ఓ దౌర్భాగ్యులారా! ఈ చెలిమ వైపు పరుగెత్తుము. అతడు మీ దాహమును తీర్చును. మిమ్ములను రక్షించు చెలిమ ఇదే. నేనేమి చేయుదును, ఎలా ఈ శుభవార్తను హృదయములలో నాటెదను. ప్రజలు వినుటకు ఏ డప్పుతో నేను వీధులలో ప్రకటించగలను. వినుటకు ప్రజల చెవులు తెరుచుకునేందుకు ఏ ఔషధముతో చికిత్స చేయుదును. మీరు దేవుని వారైనచో దేవుడు మీ వాడే అని మీరు నమ్మగలరు".

(కష్తి నూహ్ పుట 19,20)

ప్రపంచములో శాంతి, సంతృప్తి ఏర్పడుటకు ఈ కాలపు అవతారుని ఈ హృదయపూర్వక పిలుపును వినే అనుగ్రహము ప్రపంచానికి అల్లాహ్ తఆలా కల్పించుగాక! ఆమీన్.

وآخردعوانا ان الحمد للہ رب العلمین

(12వ పేజీ తరువాత)

పూర్వపు ప్రవక్తల శత్రువుల అంతము అయినట్లు వారి అంతమగును. ఓ ముస్లిములారా! పీడనము మిగులునంత వరకు, ధర్మము సంపూర్ణముగా అల్లాహ్ కొరకే అగునంత వరకు, ధార్మిక విషయాలలో జోక్యము అంతమగునంత వరకు వారితో మీరు యుద్ధము చేయుచుండుము. వారు ఆ విషయమును వీడినచో వారు అసత్య ధర్మమును నమ్ముచున్నారని వారితో యుద్ధము చేయకుము. అల్లాహ్ నిశ్చయముగా వారు చేయునదంతయు కనిపెట్టుచుండును. అతడే వారిని గూర్చి నిర్ణయించును. వారి తప్పుడు ధర్మము వలన వారి ఆచారాలలో జోక్యము చేయు అనుమతి మీకు లేదు. మా ద్వారా ఈ సయోధ్యాత్మక ప్రకటన వెలువడిన తర్వాత కూడ వారిలో మార్పు రాక యుద్ధమును కొనసాగించినచో మీరు తక్కువగానున్నను మీరు జయింతురని భావించుము. ఎందుకనగా మీ సంరక్షకుడు అల్లాహ్. ఎంతో మంచి సంరక్షకుడు, ఎంతో మంచి సహాయకుడు.

అవిశ్వాసులు, ముస్లిముల మధ్య సంభవించిన ప్రప్రథమ అధికారిక బదర్ యుద్ధము ప్రస్తావన తర్వాత ఈ సూక్తులు పవిత్ర ఖుర్ఆన్‌లో అవతరించినవి. అరబ్ అవిశ్వాసులు అకారణముగా ముస్లిములపై దాడికి పాల్పడినారు. మదీనా చుట్టు శాంతి, భద్రతలకు విఘాతం కల్గించిరి. ఇందులో ముస్లిములు విజయము పొందగా శత్రువుల అగ్రనాయకులు మృతి చెందిరి. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా పవిత్ర ఖుర్ఆన్ ఇట్లు ప్రకటన చేయించెను. మీరు ఇప్పటికైనా మానుకొనినచో మేము యుద్ధమును కొనసాగించము. బలవంతముగా మత మార్పిడి సమంజసం కాదు. మతపరమైన విషయములలో జోక్యము సరికాదని మాత్రమే మేము కోరుచున్నాము.

4) మరల అల్లాహ్ ఇట్లు ఉపదేశించెను.

وَاِنْ جَنَحُوْا لِلسَّلْمِ فَاجْنَحْ لَهَا وَتَوَكَّلْ
عَلَى اللّٰهِ ۭ اِنَّهٗ هُوَ السَّمِيْعُ الْعَلِيْمُ ﴿٦١﴾
وَاِنْ يُّرِيْدُوْٓا اَنْ يَّخْدَعُوْكَ فَاِنَّ
حَسْبَكَ اللّٰهُ ۭ هُوَ الَّذِيْٓ اَيَّدَكَ بِنَصْرِهٖ
وَبِالْمُؤْمِنِيْنَ ﴿٦٢﴾

(అన్ఫాల్: 62-63)

అనగా అవిశ్వాసులు ఏ సమయములో సంధి కొరకు ముందుకు వచ్చినను నీవు కూడ వెంటనే సంధి కొరకు ముందంజ వేయుము. వారు మోసము చేయుదురని భ్రమపడకుము. అల్లాహ్‌నే నమ్మును. నిశ్చయముగా అతడే సర్వశ్రవణ సమర్థుడు, సర్వజ్ఞుడు. నీవు ఊహించినదే నిజమై వారు నిన్ను మోసగించుటకు సంకల్పించినచో వారు మోసము చేయుటతో ఏమగునని గుర్తుంచుకొనుము! కాదు. నీకు అల్లాహ్ సహకారముతోనే విజయాలు లభించుచున్నవి. అతడి సహాయము నీకు చాలు. ఇంతకు ముందు అతడే ప్రత్యక్షముగా విశ్వాసుల సహాయము ద్వారా నీకు సహాయము చేసెను.

ఈ సూక్తిలో ఇట్లు ఆదేశించబడెను. శత్రువు సంధి కోరుచున్నచో ముస్లిములు తప్పక సంధి కొరకు ఒప్పుకోవలెను. సంధి నియమములను బాహ్యారూపంలో ఒప్పుకొనినచో శత్రువు దురుద్దేశముతో మరల శక్తి సమకూర్చుకొని దాడికి పాల్పడే అవకాశముందని సంధిని రద్దు చేయకూడదు. (రాబోవు సంచికలో........)

**ప్రవచనములు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం**

"క్రమం తప్పకుండా నమాజులు చదవండి. కొందరు ఒక్క పూట మాత్రమే నమాజ్ చేస్తారు. నమాజులకు మినహాయింపు లేదని వారు గుర్తుంచుకోగలరు. ఎందుకనగా ప్రవక్తలకు కూడ నమాజులు మినహాయించబడలేదు. ఒక హదీసులో ఇట్లు గలదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక సమూహము వచ్చి నమాజులలో మినహాయింపు కావాలని వేడుకొనిరి. బదులుగా వారిట్లనిరి. ఏ మతములో ఆచరణ లేదో అది వ్యర్థమే. కనుక ఈ విషయమును గట్టిగా గుర్తుంచుకొని అల్లాహ్ తాలా ఆదేశముల ప్రకారము నడుచుకొనుము." (మల్ఫూజాత్ సంపుటి 1 పుట 263)

**దుఆ ఆశించువారు**

**SUFI AHMAD** Jama'at Ahmadiyya Penugonda, Dist: West Godawari (Andhra Pradesh)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 4. Thursday, 23 MAY 2019 Issue No. 21

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)

**యుద్ధమును గూర్చి ఇస్లాం బోధనలు:-**

2) మరల అల్లాహ్ తాలా ఈ విధముగా నుడివెను. وَقَاتِلُوْا فِيْ سَبِيْلِ اللّٰهِ الَّذِيْنَ يُقَاتِلُوْنَكُمْ وَلَا تَعْتَدُوْا ۚ اِنَّ اللّٰهَ لَا يُحِبُّ الْمُعْتَدِيْنَ ١٩١

وَاقْتُلُوْهُمْ حَيْثُ ثَقِفْتُمُوْهُمْ وَاَخْرِجُوْهُمْ مِّنْ حَيْثُ اَخْرَجُوْكُمْ وَالْفِتْنَةُ اَشَدُّ مِنَ الْقَتْلِ ۚ وَلَا تُقٰتِلُوْهُمْ عِنْدَ الْمَسْجِدِ الْحَرَامِ حَتّٰى يُقٰتِلُوْكُمْ فِيْهِ ۚ فَاِنْ قٰتَلُوْكُمْ فَاقْتُلُوْهُمْ ۗ كَذٰلِكَ جَزَآءُ الْكٰفِرِيْنَ ١٩٢

فَاِنِ انْتَهَوْا فَاِنَّ اللّٰهَ غَفُوْرٌ رَّحِيْمٌ ١٩٣

وَقٰتِلُوْهُمْ حَتّٰى لَا تَكُوْنَ فِتْنَةٌ وَّيَكُوْنَ الدِّيْنُ لِلّٰهِ ۗ فَاِنِ انْتَهَوْا فَلَا عُدْوَانَ اِلَّا عَلَى الظّٰلِمِيْنَ ١٩٤

(అల్ బఖరహ్: 191-194)

అనగా మీతో యుద్ధము చేయుచున్న వారితో అల్లాహ్ కొరకే యుద్ధము చేయుము. అందులో మీ స్వంత కోపము, స్వార్థము లేని విధముగా యుద్ధము చేయుము. జాగ్రత్త! యుద్ధములో కూడ హింసాత్మక సరళిని అవలంభించకుము. నిశ్చయముగా అల్లాహ్ దుర్జనులను ప్రేమించడు. (అన్యాయం యుద్ధమునకు తలపడిన వారు) మీరు వారితో యుద్ధము వలన ఎదురు పడినప్పుడు వారితో మీరు యుద్ధము చేయుము. కాని ఒకరిద్దరు కలసినచో వారిపై దాడి చేసి బలవంతముగా వారిని హతమార్చకుము. యుద్ధము కొరకు వారు మిమ్ములను వెళ్ళుటకు బలవంతము పెట్టిరి. కావున మీరు కూడ వారికి యుద్ధ చాలెంజ్ ఇవ్వవచ్చును. హత్య, యుద్ధము, ధార్మిక విషయంలో ఒకరిని బాధకు గురి చేయుట ఎక్కువ ప్రమాదకరమైన నేరము. కావున ఈ పద్ధతిని అవలంభించకుము. ఎందుకనగా ఇది అధర్మల కార్యము. పవిత్ర మస్జిద్ వద్ద వారు మీతో యుద్ధమునకు తలపడునంత వరకు మీరు వారితో యుద్ధము చేయకుము. ఎందుకనగా ఇటుల హజ్, ఉమ్రాహ్ చేయు వారికి ఇబ్బంది కలుగును. అప్పటికి వారు యుద్ధము చేసినచో అనివార్యముగా మీరు కూడ యుద్ధము చేయుము. చట్టబద్ధమైన, న్యాయమైన ఆదేశాలను రద్దు చేసిన వారితో ఇటులనే ప్రవర్తించవలెను. అవిశ్వాసుల ప్రతి ఫలము ఇటులనే యుండును. కాని వారికి జ్ఞానోదయం కల్గినందు వలన వారు (ఈ దుష్కృత్యమును) మానుకొనినచో నిశ్చయముగా అల్లాహ్ క్షమాగుణ పరిపూర్ణుడు, కారుణ్యమూర్తి. అటువంటి సందర్భములో మీరు కూడ మానుకొనవలెను. వారు యుద్ధము ప్రారంభించారని వారిపై దాడి కొనసాగించకుము. పీడనము నశించివరకు మతము అల్లాహ్ పరమైనంత వరకు వారితో యుద్ధము చేయుచుండుము. మతము అల్లాహ్ కు సంబంధించినది. అందులో బలవంతము చేయుట మానవునికి తగదు. వారు మత పరమైన విషయములలో బలవంతము చేయుట మానుకొనినచో వెంటనే యుద్ధమును నిలిపివేయుము. ఎందుకనగా హింసాత్ములకే శిక్ష విధించబడును. వారు ఇటువంటి హింసను వీడినచో వారితో యుద్ధము చేయుట సమంజసము కాదు.

ఈ సూక్తులలో ఇట్లు వివరించబడెను.

మొదటి విషయం: అల్లాహ్ కొరకు మాత్రమే యుద్ధము జరుగవలెను. అనగా స్వార్థ ప్రయోజనాలు, కోరికలు, దేశమును వశపర్చుకొనుటకు, తమ ఆధిపత్యము కొరకు యుద్ధము చేయరాదు.

రెండవ విషయము: యుద్ధము ప్రారంభించిన వారితోనే యుద్ధము సమంజసము.

మూడవ విషయము: మీతో యుద్ధము చేయువారితోనే మీరు యుద్ధము చేయవచ్చును. అనగా సైనికులు కాని వారిని, ఈ యుద్ధములో పాల్గొనని వారిని హతమార్చుట లేదా వారితో యుద్ధము చేయుట సమంజసము కాదు.

నాలుగవ విషయము: శత్రువు యుద్ధము ప్రారంభించినచో శత్రువు పరిమితం చేసినంత వరకు మాత్రమే యుద్ధమును పరిమితం చేయాలి. అంతేగాని ప్రాంతాన్ని గాని, యుద్ధ సామాగ్రిని కాని వ్యాపింపజేయుటకు ప్రయత్నించ రాదు.

ఐదవ విషయము: యుద్ధము కేవలం సైనికులతోనే చేయవలెను కాని, వారి తెగకు లేదా జాతికి చెందిన మరే ఒక్క వ్యక్తిని కూడ ఎదురించ కూడదు.

ఆరవ విషయము: యుద్ధము చేయునప్పుడు మతపరమైన ఆచారములను, ప్రార్థనలను, ధార్మిక కార్యక్రమాలకు ఎలాంటి అడ్డంకులను సృష్టించకూడదు. ధార్మిక ప్రదేశాలలో, ధార్మిక కార్యక్రమాలలో శత్రువులు యుద్ధ వాతవరణంను నెలకొల్పనప్పుడు ముస్లిములు కూడ అక్కడ యుద్ధము చేయకూడదు.

ఏడవ విషయము: ధార్మిక కేంద్రాలను శత్రువు యుద్ధమునకు వినియోగించినచో విధిలేని స్థితిలో తప్ప మీరు అలా చేయకూడదు. ప్రార్థన కేంద్రాలపై దాడి, వాటిని నేల మట్టం చేయడం అను విషయంను అటుంచితే ఈ సూక్తిలో ప్రార్థన కేంద్రముల సమీపంలో కూడ యుద్ధము చేయరాదని సూచించబడెను. కాని శత్రువు ప్రార్థన కేంద్రాలను యుద్ధమునకు వినియోగించినచో ఆ నష్టమునకు వారు బాధ్యులగుదురు. ఈ నష్టమునకు ముసల్మానులు బాధ్యులు కారు.

ఎనమిదవ విషయం: శత్రువు ధార్మిక కేంద్రాలలో యుద్ధమును ప్రారంభించిన తర్వాత దీని అపాయకరమైన ఫలితములను గమనించి ధార్మిక కేంద్రాలను విడిచి ఇతర స్థలములో యుద్ధమును మార్చినతో ఈ సాకుతో ముస్లిములు వారి ధార్మిక కేంద్రాలకు నష్టము కలిగించకూడదు. ఆయా క్షేత్రాల పవిత్రతను స్వీకరించుచూ వెంటనే మరో ప్రాంతమునకు వెళ్ళిపోవలెను.

తొమ్మిదవ విషయము: మతంలో నిర్బంధము తొలిగిపోయినచో మతపరమైన విషయాలలో స్వేచ్ఛ లభించునంత వరకు మాత్రమే యుద్ధము చేయవలెను. రాజకీయ విషయమాల వలె ఇందులో జోక్యము చేసుకో కూడదు. శత్రువు యుద్ధమును ప్రారంభించినను ఆచరణాత్మకంగా యుద్ధ విరమణ ప్రకటణ చేసినచో వారితో యుద్ధము చేయకూడదు.

3) మరో చోట అల్లావ్హ ఇట్ల ఆదేశించెను.

قُلْ لِّلَّذِيْنَ كَفَرُوْا اِنْ يَّنْتَهُوْا يُغْفَرْ لَهُمْ مَّا قَدْ سَلَفَ ۚ وَاِنْ يَّعُوْدُوْا فَقَدْ مَضَتْ سُنَّتُ الْاَوَّلِيْنَ ٣٩

وَقَاتِلُوْهُمْ حَتّٰى لَا تَكُوْنَ فِتْنَةٌ وَّيَكُوْنَ الدِّيْنُ كُلُّهٗ لِلّٰهِ ۚ فَاِنِ انْتَهَوْا فَاِنَّ اللّٰهَ بِمَا يَعْمَلُوْنَ بَصِيْرٌ ٤٠

وَاِنْ تَوَلَّوْا فَاعْلَمُوْا اَنَّ اللّٰهَ مَوْلٰىكُمْ ۗ نِعْمَ الْمَوْلٰى وَنِعْمَ النَّصِيْرُ ٤١

(అన్ఫాల్: 39-41)

అనగా ఓ ముహమ్మద్ రసూలుల్లాహ్! శత్రువు యుద్ధములను ప్రారంభించెను. అల్లావ్హ ఆదేశముతోమీరు వారిని ఎదుర్కొనవలసి వచ్చును. కాని ఇప్పటికైనా వారు శాంతించినచో గతములో వారు చేసినది క్షమించబడునని నీవు ప్రకటించుము. వారు యుద్ధమును వీడక తరచుగా దాడులు చేసినచో

(11వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz